Reg. No. 757

అభినవసరస్వతి

[మాసపత్రిక]

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జనపాటి పట్టాభిరామశాస్త్రిచేఁ
ప్రకటింపఁబడుచున్నది.

గుంటూరు.

సంపుటము 32	1940 సం॥ డిశంబరు నెల 15 వ తేది	సంచికలు 8, 9

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25 0 0	సహాయులకు	రు 5 0 0
పోషకులకు	10 0 0	చందాదారులకు	రు 8 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Guntur by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakara vavaharam
etc., etc.

రాజపోషకులు.

శ్రీమంతు, రాణి ఆదిలక్ష్మీదేవమ్మ బహాదరుగారు,

గద్వాలసంస్థానము.

ప్రధానపోషకులు.

౧ శ్రీశ్రీ జగద్గురు సచ్చిదానందాభినవశంకరభారతీస్వాములవారు, హంపి.

౨ శ్రీశ్రీ జగద్గురు, అభినవోద్దండ విద్యాశంకరభారతీ స్వాములవారు, పుష్పగిరి.

3 తంగెడ నరసింహారావుగారు, కరణము, మోర్జంపాడు.

౪ ఆర్. రామారెడ్డిగారు, దైవముదిన్నె.

౫ రాజా సురభి వెంకటరత్నాంబ బహాదరుగారు, రాణి, ఆఫ్ జటప్రోలు, కొల్లాపురము.

౬ శ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి.

౭ రాజా రఘునందనసింగుగారు, నెల్లుట్ల.

౮ లింగాల రంగారెడ్డి దేశముఖుగారు, గణపురము.

పోషకులు

౧ జాగర్లమూడి కుప్పుస్వామినాయుడుగారు, కారంచేడు.

౨ రాజా కందుకూరు బాలసూర్యప్రసాదరావు బహద్దరు జమీందారుగారు - [illegible]

3 కాండ్రి వెంకటకృష్ణారెడ్డి దేశముఖుగారు, బసవాపురము.

౪ రామచంద్రారెడ్డి దేశముఖుగారు, ఇసునూరు.

*

అభినవసరస్వతి

సంపుటము 3౨ | విక్రమ నామసంవత్సరము కార్తికమాసము | సంచిక ౮.౯

కృతివిమర్శము

మణిహారము:- ఇది స్నేహలతాకవితాసంఘపు 66 వ పుష్పము. గ్రంథకర్త గంధం వెంకటనరసింహాచార్యులు గారు. కొల్లాపురము. ఇందు భగవత్ప్రార్థనాది బహు విషయము లందమైన కందపద్యములలోఁ బొందుపఱుపఁబడినవి. కృతిపతి జటప్రోలు సంస్థానము యువరాజులగు శ్రీ శ్రీ జగన్నాథరావుబహదరు గారు. ఈకృతిభర్తను గూర్చి కృతికర్త వ్రాసిన

క॥ నీజనని రత్నమాంబిక యీజటప్రోలురాజ్యపదవి కెక్కినది మొదల్
రాజులు సత్కవిరాజులు జేజేయనఁ బ్రజకుఁ దృప్తిసేకురుచుండెన్.

క॥ సాలంకృత నిదె మత్కృతిబాలిక నర్పించుచుంటిఁ బ్రవిమలకృప ని
ర్మేలావతిఁ గొని వాగర్థాలోలావేలలీల లందుము సుకృతీ!

క॥ మణిహారం బను పేరున
మణులను సమకూర్చి తగిన మాన్యుఁడ వగుటన్
మణిహార మొసఁగితిని స
ద్గుణమణి! దీనిన్ గ్రహింపు తోషం బబ్బన్.

మొదలగుపద్యములు శ్రీజటప్రోలుసంస్థానము రాణి వెంకటరత్నాంబ బహదరు గారి సద్గుణగణములను భాషాసౌష్ఠవమును గవితాచమత్కృతిని గనఁబఱచుట కనువై యున్నవి. నిజముగా నీకృతిబాలిక సాలంకృతయే. కందపద్యములు మణులే. నిజముగా నీగ్రంథము మణిహారమే. తన్మణిహారమును దాల్చినమహీపతి మాన్యుఁడే. సద్గుణమణియే. ఈకవి యిమ్మణిహారమే కాక

క॥ మాధవశతకంబున్ ధ్రువగాథను మఱి నీతిగీతికల వ్రాసితి నే
సాధించితి మణిహార మసాధారణనియతిఁ బూని సరసులు మెచ్చన్.

అనుపద్యమువలన మఱికొన్నియు వ్రాసినట్లు కనఁబడియెడిని. కీర్తిశేషులైన యీసంస్థానప్రభువులు లక్ష్మారావుగారిచేఁగూడ నీయన మానితుఁడైనట్లు

క॥ నను రాజాశ్రితునిన్ శ్రీ
మనుజాధిప లక్ష్మరాయ మానితు సుకవిన్
ఘనునిగఁ జేయఁగఁ దగదా!
ఘను నినుఁ గాంచినఫలంబు గాంచఁగవలదా!

అనుపద్యమునఁ గనఁబడెడిని. పద్యపంచక మిప్పటికే ప్రదర్శితమైనను నీమణిహారములోని యింకఁగొన్ని కందపద్యరత్నములు కనుఁగొనఁదగినవి కలవు. చూడుఁడు.

క. జగదాధారు సదాత్మున్ జగదంతర్వ్యాప్తు వేదసన్మణిహారున్
జగదాకారు భజింతున్ జగంబాపి సతంబు నన్ను వర్ధిలఁజేయన్

క. సత్యము ధర సర్వజనస్తుత్యము సంకల్పసిద్ధి సొబగు ఘటించున్
నిత్యశ్రీ గలిగించు నగత్యము భువి దీనిసాటి గా వితరంబుల్.

'మనమా ! దిగులొంద నీతిమార్గంబగునా' యను మకుటముతో మఱికొన్ని కందము లిమ్మణిహారమునఁ గనుపట్టెడు. కనుఁడు.

క. మును నారదాదిఘనులకు
ఘనపదవిని గూర్చినట్టి కాంచనచేలున్
వినుతించి శుభము లందక, మనమా !

ఈమకుటము నీతిమార్గంబగునా యనుటకంటె "మనమా ! వద్దిఁక నాదుమాట వినుమా, మర్యాద గాపాడుమా" అను శ్రీతిరుపతివెంకటకవుల శ్రవణానందపద్యమకుటమువలె నీతిమార్గముగనుమా యని కుదిర్చిన మఱియు బాగుగానుండునేమోయని యనిపించెడిని. ఇందలి మిత్రలేఖలలోని

క. శ్రీయుత! ధీమంత! కృష్ణారాయా! వర్ధిలుము సుగుణరాశివనఁగ. దీ
ర్ఘాయుష్మంతుఁడవై నీజాయాసుతవిహితబంధుసంతతితోడన్.

క. ధన ముండెను, బల ముండెను,
ఘనపాండిత్యంబు నుండె, కవితారసపో
షణభావం బుండెను, నీ
ఘనతను బొగడంగ వశమె కవికులతిలకా !

అను నీజటప్రోలుసంస్థానామాత్యులలో నొకరగు మియ్యాపురము రామకృష్ణా రావుగారినిగూర్చియు

క. అమరేశ్వర ! నీకవితాకమనీయకథాప్రసక్తి గంగాజలము
న్నిర్మలంబై పింపొంపై ఘుమఘుమవాసనల నొప్పి కోర్కెలఁదీర్చున్

అను విప్రులపల్యగ్రహారికులును గుంటూరు చంద్రికాప్రెస్సు మేనేజరులును నగు చతుర్వేది, అమరేశ్వరశాస్త్రిగారినిగూర్చియు నుండినపద్యములు వారి వాస్తవగుణము లను వక్కాణించుచున్నవి

క. నినుఁ దనయునిఁగాఁ బడసిన
జననీజనకులతపం బసామాన్యంబౌ.
నినుఁబోలిన కులదీపకుఁ
డనఘుఁడు సత్పుత్రుఁ డొక్కఁడైనను జాలున్.

అను పద్యమన్న ట్లీయమరేశ్వరశాస్త్రిగారిని బుత్రునిగాఁ బడసిన కోటినుబ్బా రాయదంపతుల తపం బసామాన్యం బనియు నేతాదృగ్గుణగణవిశిష్టంబగు నీగ్రంథం బీద్యం బనియు నస్మదభిప్రాయము.

—♦ సంస్కర్తలు, హరిజనోద్ధరణము ♦—

(సంస్కృతపత్రికలోని వెంకటాచలశర్మగారి వ్యాసమున కనువాదము)

ఆంగ్లేయులు భారతదేశమునకు రాకపూర్వము బ్రాహ్మణాదివర్ణములవారు తఱచుగఁ దమ యాశ్రమములకు విహితమగు ధర్మము ననుష్ఠించుచునే యుండిరి. వారు వచ్చినపిదప వారిసంబంధముచేనేమి కాలవైపరీత్యముచేనేమి భారతదేశమునఁ గ్రమముగ సనాతనధర్మము క్షీణదశనొందుట కారంభించెను. అంతకుఁబూర్వము మహమ్మదీయులు హిందువుల దేవతలఁ జెకలించియు దేవాలయముల మట్టుఁబెట్టియుఁ బతివ్రతల ... బాధించియు బలాత్కారముగ హిందువులను స్వమతములోఁ జేర్చుకొనియు సనాతనహైందవధర్మమును ధ్వంసముఁ జేయుట కెట్లు ప్రయత్నించిరో యట్లాంగ్లేయులు... పూనుకొనలేదు. వారు మహమ్మదీయులవలె సైన్యములతోఁగూడియు ఖడ్గముల ధరించియు రాకపోవుటయే యందుకుఁ గారణము. వైశ్యవేషముతో మెల్లగాఁ బిల్లివలె భారతదేశమునఁ బ్రవేశించిరి. ... తురకలవలెను బెద్దపులులఁబోలియు ధీరులై రాలేదు.

అట్లయ్యు నాగరికతచేతను విద్యాభ్యాసపద్ధతిచేతను గాపట్యముతో ... ధర్మమునకు క్షతిగల్గించిరి. భారతీయులు భారతమాత దురదృష్టముననో దుర్బుద్ధివలననో స్వధర్మాభిమానమును వీడి పాశ్చాత్యనాగరికతావ్యామోహితులై పవిత్రమగు మతధర్మమును గోలుపోవుట కారంభించిరి. ఆ ట్లాకస్మికముగ స్వధర్మమును విసర్జించుటకు... కలిప్రభావమే కారణమని విశ్వసించుచున్నాము ...

మూర్ఖులును ధూర్తస్వభావులును బలశాలురు నగు యవనుల బలాత్కారముచే సైతము సన్నగిలని ధర్మాభిమానము కేవలము పాశ్చాత్యనాగరికత నవలోకించి క్షీణించుచున్నదనువిషయము కడుంగడు విచిత్రమే ... ఔరా కలిప్రభావమా! అఘటితఘటనాసమర్థుఁడైన కలికి నమస్కారము.

ఆంగ్లేయులు భారతదేశమును స్వాధీనముఁ జేసికొన్న యనంతరము...కొందఱి హృదయములో "అయ్యో! భారతమాత ... శృంఖలాబద్ధగా నొనర్పఁబడినది, మనము గూడ బానిసలవలె బాధింపఁబడుచున్నాము, ఆంగ్లేయులబారినుండి భారతమాతను విడిపించవలెను, స్వాతంత్ర్యము సంపాదింపవలెను" అను జ్ఞాన మూదయించెను ... 54 సం॥ కుఁ బూర్వము నేషనల్ కాంగ్రెస్ ... నెలకొల్పిరి. ఈసంస్థ దాదాపు ముప్పదివత్సరములవఱకు స్వరాజ్యసంపాదనమహోన్నతోద్దేశ్యమును నెఱవేర్చుటకు వివిధప్రయత్నముల సలుపుచుండెను. శ్రీ బాలగంగాధరతిలకుగారు కాంగ్రెసునకుఁ గర్ణధారులుగ నున్నంతకాలము సనాతనధర్మవిరుద్ధకార్యముల నాసంస్థ చేయఁజాలకపోయెను ... సుధారకంమన్యులు సంఘసంస్కారసభను సమావేశపఱుపఁదలఁచిరి కాని తిలకుగా రందు కవకాశ మొసంగరైరి.

... ఏకాంగ్రెస్సభయొక్క యావరణములో సైతము సనాతనధర్మవిరుద్ధసభ జరుగుటకు వీలులేకపోయెనో నేఁ డాసభకు ... ధర్మవిరుద్ధాచరణమే ప్రధానోద్దేశ్యమై యున్నది ... కాంగ్రెసుసభ్యు లందఱును ... ధర్మవిధ్వంసమునకు సన్నద్ధులై యున్నారు. కాంగ్రెసు ప్రాక్తనోద్దేశమునకును నద్యతనోద్దేశ్యమునకు నెంతటివిరోధము గలదో చూడుఁడు ...

గాంధిమహాశయుఁ డేనాఁడు నాయకస్థానమునధిష్ఠించెనో యానాఁడే కాంగ్రెసునకు సనాతనధర్మవిధ్వంసము లక్ష్యముగా మాఱెను. అతఁడు నాయకుఁడైనతరువాతనే హరిజనదేవాలయప్రవేశము విధవావివాహము ప్రౌఢావివాహము, అసవర్ణవివాహము మొదలగు ధర్మదూరములగు ప్రచారములు కాంగ్రెసుచేఁ బ్రారంభింపఁబడినవి. హరిజనుల నుద్ధరించువిషయమున సనాతనధార్మికులకుఁగూడ సహానుభూతి గలదు ... హరిజనులతో నెట్టివిరోధము లేదు.

జర్మనుదేశమందలి నాజీపక్షావలంబులు యూదుజాతీయుల కేవిధముగ నపరిమితము ... లగు సంకటములఁ గల్పించి దేశమునుండి వెడలనడఁచుట కహర్నిశలుఁ బ్రయత్నించుచున్నారో యట్లే సనాతన ధర్మావలంబులు సైత మంత్యజాలఁ బీడించుచు ... దేశమునుండి వెళ్ళఁగొట్టుట కభిలషించుచున్నారని ధూర్తు లచటనచటఁ బ్రలాపము లొనర్చుచుండుట ... చూచుచున్నాము. కాని యట్టి కుకార్యము స్వప్నమందైనను సనాతనధర్మాభిమానులు కోరుటలేదు ...అంత్యజాల నుద్ధరించుట కెల్లప్పుడును బ్రయత్నించుచున్నారు. వారు చేయు ప్రలాపముల కా భగవానుఁడే శాస్తి చేయఁగలఁడు. నిజముగ వా రంత్యజాల నుద్ధరించుటకుఁ గుతూహలముగలవారేని వారల కన్నవస్త్రములను ధనమును సహాయ మొసర్తురు గాక. అట్లుగాక కేవలము పట్టుదలతో సనాతన ధర్మవిరుద్ధముగ దేవాలయములఁ గలంకితములుగాఁ జేసినమాత్రమున నేమిప్రయోజనము? ఆలయములలో నంత్యజాలు ప్రవేశించినంతమాత్రమున నేమికాఁగలదు? అందుచే వారి కడుపునిండునా? శరీరములు వస్త్రాలంకారముల నాచ్ఛాదితములగునా? దుస్సహ దారిద్ర్యబాధ తొలఁగిచనునా?

తఱచు హరిజను లందఱు దరిద్రులుగనే యున్నారు. వా రన్నవస్త్రాదికమునే కోరుచున్నారు. ... దేవాలయములలోఁ బ్రవేశించి దేవతాదర్శనముఁ జేయవలెనని కాని బ్రాహ్మణులతో సంబంధము గావలెనని కాని కోరుటలేదు.

... కాంగ్రెసువారు మంత్రిపదమునందున్నపుడు మధుర మీనాక్షీ దేవాలయమున నంత్యజాలఁ బ్రవేశపెట్టుటకుఁ దీర్మానించిరి. అపుడచటి పంచములలో నొక్కఁడును దేవాలయములోఁ బ్రవేశించుట కియ్యకొనఁడయ్యె. కాంగ్రెసువారు దూర దేశములనుండి చండాలురఁ బిలిపించి ... ప్రయాణవ్యయము దినమున కొక రూపాయి నిచ్చి ... దేవాలయములోనికి నెట్టి ... శాసనము నమలులోనికిఁ దెచ్చిరి.

... ఇట్లే ప్రతిప్రాంతమందును ... డబ్బిచ్చియైనను దేవాలయములలో దూర్చుచున్నారు. ఇదియే కాఁబోలుఁ బంచముల నుద్ధరించుపద్ధతి? ఉద్ధరణమన వారి కభిలషితమగు నాహారమును వస్త్రములను జదువును నాగరికసౌకర్యమును గలిగి సంతోషముతో జీవించునట్లొనర్చుట. ఇట్లుద్ధరించువిషయమున సనాతనధర్మానుయాయుల కెట్టిభేదాభిప్రాయము లేదు. ఇట్టియుద్ధరణమునకుఁ బూనుకొనక కేవలము సనాతన ధర్మావలంబుల నిందించుటచేతనో ధర్మవిరుద్ధమగు దేవాలయప్రవేశముచేతనో సుధారకంమన్యులు హరిజనోద్ధరణముఁ జేయఁదలఁచుచున్నారు. కాని యట్టికార్యము హరిజనోద్ధరణ మెన్నడును గాఁజాలదని దృఢముగఁ జెప్పఁగలము.

ఇఁకనైనను సంస్కర్తలా యంత్యజాలకుఁ దగినజీవిక నేర్పఱచి వారికై దేవాలయములఁ గట్టించి యవశ్యము వారి నందుఁ బ్రవేశపెట్టుదురు గాక. అందుచే సనాతన

ధర్మమునకు విరోధము లేకుండుటయు నంత్యజులకు యథార్థమైన యుద్ధారమును ఘటించును. వారలకుఁ బ్రత్యేక దేవాలయములు నిర్మింపఁబడినచో హిందువులలో నధికవిభాగము లేర్పడునని శంకింప నక్కఱలేదు. ఇంతకుఁబూర్వమే యనేకజాతులవారికి స్వజాతికిమాత్రము సంబంధించిన దేవాలయముల నచటనచట మనము చూచుచుండుట లేదా ? ప్రత్యేకదేవాలయనిర్మాణముచే నెట్టిహానియు లేకపోవుటయే కాక యంతయు నిర్బాధముగఁ గూడ నుండును ... సనాతనధర్మావలంబులు సైత మిట్టి పంచమోద్ధరణమునకు సహానుభూతిని జూపుటే కాక శక్తివంచన లేకుండఁ దోడ్పడఁగలరు.

ఇఁకనైనను మా హితోపదేశము సుధారకులు విని ... ఇట్టి యుద్ధార మొనర్చి చండాలురఁ గృతార్థులఁగావించి తన్మూలమునఁ దాముఁగూడఁ గృతార్థులు కాఁ గోరుదురా ?

(అనువాదకుఁడు, స. లక్ష్మీనారాయణమూర్తి.)

—♦ శ్రీ షష్ఠజార్జిసమ్రాడ్విజయవరణవినతినక్షత్రమాలా ♦—

శ్రీమద్రామవరప్రసాదమహిమావాప్తోరుణాస్తంగమా
భావభ్రాజితభారతాదిబహులక్ష్మాచక్రిసమ్రాణ్మణిః
హిట్లర్ నామక నవ్యరావణ దురాశోన్నీతకూటాహవే
షష్ఠో జార్జిమహావిభుర్విజయతాం రామానుజాంశం వహన్. ౧

యద్వంశీయనృపాలమౌళిమణయో యశ్చాపి ధర్మం నయం
నేత్రీకృత్య యతోఽచరం శ్చరతిచాద్యాపి ధ్యానస్థావనే
ధర్మో యత్ర జయస్తు తత్రభవతీత్యేతత్తు సత్యం యది
శ్రీమాన్ జార్జివిభూ రణే విజయతాం శ్రీనాథతేజో వహన్. ౨

నావిష్ణుఃపృథివీపతి ర్యదిపచే ద్విష్ణుః పృథివ్యాం జగ
త్పీడాకృన్నయధర్మశూన్యకుజనధ్వంసాయ ధర్మార్థయే
సాధూనాం పరిపాలనాయచ కృతస్వీయావతారో యది
స్వాంశం జార్జివిభుం జయేన ఘటయత్వాత్మీయధామ్నా హరిః. 3

యత్తేజః కృతవీర్యపుత్రహననే శ్రీజామదగ్న్యేఽవసత్
శ్రీరామేఽఖిలలోకపీడకదశాస్యోత్సాదనే జృంభితమ్
శ్రీకృష్ణే శిశుపాలదన్తముఖ దుష్కంసాదిఘాతేషు య
త్తత్తేస్తాదరిసూదనేఽత్రసమితౌ శ్రీషష్ఠజార్జిప్రభో ! ౪

యా భణ్డాసురఖండనాయ నిఖిలామర్త్యాళితేజోవ్రజే
నావిర్భూయ మహామఖాగ్నిముఖతో జాజ్వల్యమానప్రభా
నానాశక్తిసమావృతా సహపరీవారం జఘానాసురం
సా దద్యా ల్లలితాంబికాత్ర విజయం శ్రీజార్జిరాజే తురమ్. ౫

యా కాళీ మధుకైటభప్రమథినీ యా దుష్టసంహారిణీ
యా దుర్గా మహిషాసురప్రశమనీ దుర్గాణి సంతారయేత్
వాణీ శుంభనిశుంభదైత్యదమనీ యా సాధుసంరక్షిణీ
సా శక్తిత్రితయాత్మికా విజయదాస్తా జ్జార్జిరాజే రణే. ౬

శ్రీశే యా గిరిశేచ యా సురపతౌ వైవస్వతే నిరృతౌ
వారీశేచ సమీరణే ధనపతా వీశాన ఆస్తే విధౌ
తత్పత్నీషుచ తద్విభిన్నతనుషు ఖ్యాతేషు దేవర్షిషు
క్ష్మాపే షూన్నతశక్తయోఽద్య జయదా ఆవిశ్య జార్జిప్రభోః. ౭

రక్ష స్త్వక్షయతేజసా శివయుగం వాణీవిధాత్రో ర్యుగం
లక్ష్మీవిష్ణుయుగం శచీన్ద్రమిథునం రాధేశకృష్ణద్వయమ్
కామేశీశివయుగ్మకం జనకజాశ్రీరామయుగ్మం సదా
సర్వామర్త్యయుగాని వాం రణగతౌ దత్వా జయం శర్మదా. ౮

భావత్కప్రపితామహీప్రభృతిభి ర్యా ధర్మదేవీ భృతా
స్వీయేవాఖిలయోగకై రిహవిభో! శ్రీనీతిసఖ్యన్వితా
భాన్వస్తంగతిశూన్యదివ్యధరణీసామ్రాజ్యసంరక్షిణీ
సాచ త్వత్పరిపాలితా విజయదా భూయా త్తవాత్రాహవే. ౯

సాహాయ్యం కిము విదధ్మహేఽత్రవిషమే ప్రాప్తే వయం బ్రాహ్మణా
రిక్తా విత్తబలాయుధోపకరణాశక్తా త్రిసంధ్యం పరమ్
యాస్మాభి స్సముపాస్యతే భగవతీ శ్రీవేదమాతాన్వహం
తాం తే శత్రునిషూదనాయ విజయప్రాప్త్యైచ యాచామహే. ౧౦

యుష్మ త్సుందరమందిరోపరి భవద్ఘాతాయ యద్దుర్ధియా
తీక్ష్ణోద్భంజనగోళకాని గగనా త్ప్రాపాతయ న్సైనికైః
యుష్మ చ్ఛ్రీహరియుగ్మకాంశమహిమా దర్శత్వ మేతత్ప్రభో!
లోకేభ్యో భవదీయధామ నితరాం ప్రాచీకశ త్తత్స్ఫుటమ్. ౧౧

ఆర్యా భారతగా భవద్భుజబలాలంబేన సంరక్షితాః
క్రూరమ్లేచ్ఛనృపాలదుర్విధిభయాత్ సార్ధైకశత్యబ్దతః

తత్తద్ధర్మనయానుగాత్మవిధిభి ర్నానామతస్థా వయం
స్వస్వైర్వై ర్నిజధర్మశాస్త్రవిహితై శ్శ్రీజార్జిసమ్రాణ్మణే! ౧౨
భూలోకస్థిత రాజ్యతన్త్రనివహోఽన్వీక్ష్యేత చేదాత్మనా
యుష్మాకీణవిభుత్వతుల్య మితర ద్ధర్మ్యం న వీక్షామహే
ద్వేషోఽత్రాత్మవినాశకాల ఉదిత స్సాన్య ద్యస్య కస్యాపివా
తత్రార్యస్య కృతఘ్నతా సమధికా త్వద్రక్షితస్యాధునా. ౧3

ప్రాణో ధర్మ ఇతీరితో భరతభూదేవ్యా స్త్రియీభాసితో
నానాదర్శనసత్పురాణనివహై స్సంచారితః ప్రాక్తనైః
భూపాలైః పరిరక్షితోఽఖిలవివేకాగ్ర్యద్విజైః పోషితో
భూపానాంచ నృణా మశేషసుఖదో నానార్థసంపద్ద్విజైః. ౧౪
సోఽయం దుష్కలి దుష్టచేష్టితవశా త్స్వైరప్రవృత్తై ర్నృభిః
కైశ్చి ద్భారతగామిభిః కుమతగై రార్యై రనార్యై రిహ
దుస్సంస్కారమిషేణ ధార్మికగత స్సద్రాజకీయాశ్రితోఽ
ప్యార్యోపద్రవకృత్ప్రకారకశతై రుత్పాద్యతే భారతే. ౧౫
పూతార్యోద్వహనాది వైధకృతయో దుశ్శాసనై ర్భ్రంశితా
భ్రంశ్యన్తేచ కులస్త్రియో విధిశతై ర్హా హన్త హన్తాన్తతః
చండాలాన్బలతః ప్రవేశ్య భగవద్వేశ్మాన్తరేషు ప్రభో!
దేవా న్భారతభూతలా త్కలిచరా నిష్కాసయ న్త్యుత్పథాః. ౧౬
రూపా ద్యుత్పథదేశదోషబహులా శ్శేషార్థసామ్యాశ్రియ
ద్రాజ్యాంగానుసృతస్వరాజ్యకువిధిప్రేప్సాకులా భారతే
దేవబ్రహ్మనృపాలధర్మనయ సన్మార్గాత్మవిద్యాద్రుహాః
కాలేయా బహుధా చరన్తి నిజధీమానా స్స్వదేశద్రుహః. ౧౭
దేశీయాకిల రాజకీయసమితి ర్గంగాధరాన్తా బహు
ప్రాజ్ఞోత్తంససమాశ్రితార్థికవిధిస్వత్వాశ్రితం ప్రాభవమ్
సామన్తాన్యనృపాలరాజ్యసదృశం యుష్మత్సురక్షాన్వితం
ప్రాకాంక్ష త్కలిభృత్యకా స్తదధునా వాంఛం త్యరక్షాన్వితమ్.

సూచ్యాస్యా గగనోదరక్షుధ ఇమే దుర్మేధస స్సాంప్రతం
దుర్గర్వాన్ధహృదో దురన్తమననా ధూర్తా దురాశావశాః
రాజ్యం కార్మికకర్షకాదిబహులాభిప్రాయమాత్రానుగం
ధర్మాపేత మపేతజాతిమతనీత్యాప్తం యతన్తే బత ! ౧౯

అస్త్రాణ్యార్యకులం విహాయ బహుతః కాలా త్స్వలోకం యయుః
శస్త్రాణ్యన్యధరాం గతాని శరణం శాస్త్రైస్సహేతశ్చిరాత్
సాధ్వీ బుద్ధి రుదారకర్మకరణే సత్కౌశలం సత్కలా
భాష్యసేచ్ఛా కలినా హృతాః కథమిమే రక్షేయు రార్యావనిమ్.

ప్రాజ్ఞాలంకృతరాజకీయమతగా అన్యే కృతజ్ఞా స్సమే
యుష్మా స్స్వాధినివేశికం భరతభూరాజ్యాంగనిర్మాణకమ్
యుష్మద్రక్షణబద్ధ మార్యధరణీయోగ్యం స్వకస్వత్వసం
రక్షార్హం భవదన్యరాజ్యసదృశం వాంఛన్తి తృప్యన్తి చ. ౨౧

వాంఛామోఽధినివేశనాశ్రియ మిహ స్వాతన్త్ర్య మార్యావనౌ
కిన్తు స్వస్వమతాగమోక్తనిఖిలస్వత్వాదిసంరక్షకమ్
తత్త ద్ధర్మతదాగమామరమహాసంస్థాదిసంరక్షకం
కాలేయా నతిపాతనీయవిధిభి ర్యాచామహే ధార్మికాః ౨౨

ధర్మే విశ్వ మిదం ప్రతిష్ఠితమితి బ్రూతే త్రయీ సోఽపిచ
స్వాభివ్యంజితఏవ భారతధరామాత్రార్యమాతాశ్రియః
తద్వర్ణాశ్రమభేదభిన్న ఇద ముద్ధారాయ సృష్టః ప్రభు
స్సమ్యగ్రక్షతి రక్షితోఽఖిల మిదం విధ్వంసయే ద్ధ్వంసితః ౨౩

ఆత్మౌపమయాఽన్యధర్మనివహే రక్షా నృపేణాదరా
త్త్యక్త్వా ధనమానదేహవదిహాముత్రార్థభోగేచ్ఛునా
ఔదాసీన్యమపీహ దోషద మసత్కాలేయదుశ్శాసనా
నీకం సంహార ధర్మదేవ్యతితరాం క్రోశంచ శత్రూనపి. ౨౪

శ్రీమజ్జార్జిధరాధిరాజ! భవతో భాగ్యేన ధర్మావనీ
సామ్రాజ్యాధిపతిత్వ మాప్త మురుణా కాలేయదుశ్శాసనైః
భూదేవా ఇహ దేవతాశ్చ నిఖిలా శ్రీధర్మదేవీ సదా
తుభ్యన్తీహ వదామ ఈశ! భవతోఽన్యస్మై చ కస్మై వయమ్.

ఆచన్ద్రార్క మిమా మవార్యధరణీం ధర్మశ్రియం విభుత్వం వహన్
భాన్వ స్తంగతిశూన్య సర్వధరణీసామ్రాజ్యలక్ష్మ్యాసహ
కాలేయా న్జహి శత్రుభిస్సహ రణే శ్రీధర్మ దేవీ మవ
శ్రీవాణీసహచారిణీం భజ బుధాన్ శ్రీజార్జిసమ్రాణ్మణే! ౨౬

విద్యావాచస్పతి శ్శ్రీవిబుధకవిమణిః పుల్యకుల్యావతంసో
ధర్మోపన్యాసకేస ర్యురుగురుకరుణః కేసరీ శాబ్దికేషు
శ్రీకాంచీ కామకోటీ మహితమఠ మహాస్థానవిద్వా న్మనీషీ
ఖ్యాతస్స్వామామహేశో జయమిహవృణుతేజార్జిరాజో రణేఽస్మిన్.

—♦ ...యతులు తెలుఁగుభాషకు సహజాలంకారాలు. ♦—

(శతావధాని చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు)

దారిద్ర్యదారిద్ర్యాలు కవికి గౌరవాగౌరవాలు కలిగించినఁ గలిగించునేమో కాని కవిత్వానకు గౌరవాగౌరవములు కలిగించఁగలవనెడిది కల్ల. గర్భదరిద్రుఁడైన పోతరాజుగారి కవిత్వములో నెక్కడ నెత్తుకొన్నను రసము కుప్పతెప్పలుగా దొరకు చుండుటయే దీనికి సాక్షాన్నిదర్శనము.

...యతుల విషయములో నితరుల యభిప్రాయ మేలాటిదో కాని నాయభిప్రాయము మాత్రము సహజాలంకారా లనియే. వీనికిఁ గూడ మార్గదర్శకులు సంస్కృతకవులే ...భాగవతములో నివి కనఁబడును.

శ్లో. నఖలు గోపికానందనో భవా నఖిలదేహినా మంతరాత్మదృక్
విఖనసార్థితో విశ్వగుప్తయే సఖ ఉదేయివాన్ సాత్వతాం కులే.

ఒకటి మచ్చుచూపినాను గాని యీ గోపికాగీతల ఘట్టమంతయు నీలాగే యుండును. దీని నిటీవలి కవులు శబ్దాలంకారభేదాలలో నొకదానినిగాఁ దీసికొన్నారు. కాని యాంధ్రకవులనాదిరిఁ గంఠపాశముగాఁ బెట్టుకోలేదు. కర్ణాటక కవులు యతిని మాత్రము మనలోపాటే నియతముగాఁ బెట్టుకొన్నారు. జైమినిభారత...ము...లో ...నియతముగా యతినిగాక ప్రాసను బెట్టుకొన్నారేమో...అదో యిదో యొకటి మాత్రమే వారికి నియతముగాని రెండును నియతాలు కావన్నది బాగుగా జ్ఞాపకము. అఱవవారికిఁగూడ నీ నియమ మున్నట్టు నాకుఁ దోఁచుచున్నది. హిందూహైస్కూలు టీచరు కీ. శే. శ్రీ ముత్తయ్యరుగారు నేఁటికి 48 సంవత్సరాలనాఁ డాస్కూలులోఁ జేసినయష్టావధానములో మమ్మ్ముఁ బ్రశంసించుచుఁ జెప్పి వ్యస్తాక్షరిగా నిచ్చిన యఱవ పద్యమువల్ల నీసంగతి తెలియుచున్నది.

అట్టావదానిగళ్ శెయ్యవల్లెమెన్ట్రవై పుహలుందు
తట్టామలేశిలర్ తత్తళిప్పార్ విల్లితన్ శరంబోల్

ఎట్టేపువాండ్రు వెన్నెట్టుంగివారై యుప్పు
ముట్టాదు సెయ్య వల్లారిల్లైయే యింద మొయిణిలత్తే.

పైపద్యములో యతులమాట యేలాగున్నను ప్రాసమాత్రము నియతముగా నున్నట్టు తేలును. సంస్కృతాన కవి యిచ్ఛకాలనియుఁ దక్కినభాషలలో నొకదాని కొకటియు మఱియొకదానికి మఱియొకటియు. ఆంధ్రకు మాత్రము రెండును నియతముగా నేర్పడ్డవి. హిందీ కంత్యప్రాసనియతమని తోఁచును. తక్కినభాషలమాట యేలాగున్నను తెలుఁగుభాషకుమాత్రము తుద కప్పకవినాఁటికిఁ జాలపూర్వమే యీనిస్థితి పెద్దగండకత్తెరవ్యాపారములోకి దిగినది... రేఫ శకటరేఫలకు యతిప్రాసలలో బ్రాహ్మణునికిఁ జండాలునికి నున్నంతమాత్రమైనను జోట్టితిక యుండదన్నంతవఱకు వచ్చినది. అలాటి మైత్రి చేసినాఁడనెడి కారణముచేతనే యప్పకవి పోతరాజుగారి భాగవతమును వెలిఁబెట్టియుండునని యనుమానించి కూచిమంచిమహాకవి పోతరాజట్టి యకార్యము చేయ లేదనుచు సమర్థించుట కారంభించినాఁడు; కాని చేసిన మునిఁగిపోయిన దేమిటనుటకు సాహసించలేకపోయినాఁడు. తిమ్మకవి గారిమాట యాలాగుండఁగా నాకు రఘువంశపు గురువుగారైన భుజంగరావుపంతులుగారికి 11 శ్లోకాలుమాత్రము శ్రీమద్భాగవతములోవి చెప్పి తావన్మాత్రముచేత యావత్సంస్కృతభాషాప్రపంచము నన్వయింపఁజేసిన యోగిరాల సోదరకవిద్వయములో రంగయ్యగారో జగన్నాథముగారో ద్విరేఫదర్పణమనెడి... ఒకగ్రంథము దీనినిగుఱించి వ్రాసినారనిన నీభేద మెంతయమలులో నుండెడిదో వేఱే చెప్పనే యక్కఱలేదు ఏమిలాభము? లక్షణ మమలులో నుండుటయే కాని లక్ష్యాలు పరిశీలించినఁ దుట్టతుటకు దీనికోసము తనశక్తి నంతయు ధారపోసిన యప్పకవిగారే పద్యాలో నడుగువేయుటయే కాకుండ నతఁడితరవిషయానకు లక్ష్యాలుగా నేయేకవుల గ్రంథాలు దీసికొనుచు వచ్చినాఁడో యాకవులలో నూటికిఁ దొంబదితొమ్మండుగురి కవిత్వాలలో నీమైత్రి కనఁబడుట చూచి మేము మా పాణిగృహీతలో "నాభేద మీరొకటికా, తగకుండుట. మేలుమే"లని వ్రాయవలసివచ్చినది. మారోజులలోఁగూడ చేతపూడి భగవంతరావుగారు... చిన్న పుస్తక మొకటి దీనినిగుఱించి వ్రాసియున్నట్టు జ్ఞాపకము. ఈభేదము వ్రాఁతలో నర్థభేదము గమనించుట కావశ్యకమే కాని యతిప్రాసవిషయములోఁ బాటించ నక్కఱలేదని నన్నయ్య తప్పఁ దక్కిన యావన్మహాకవుల ప్రవృత్తియుఁ దెలుపుచున్నది. ఆకవుల హృదయమిందు కంగీకరించెడిది కాదనియుఁ బ్రమాదవశమువల్ల వారి కాలాటి ప్రవృత్తి కలుగుచు వచ్చినదనియు నొక వాద మున్నది కాని యందఱును జేయుచున్నప్పు డది ప్రమాదమైనను సదాచారమే కావలసివచ్చునని తుట్టతుదకుఁ దేలక తప్పదు...

అప్పకవి యర్థబిందువులకుఁ బ్రాసమైత్రి దీర్ఘాలమీఁదనే యొప్పుకొన్నాఁడు. ఈయంశ మతని లక్షణపద్యములో నున్న నిడుదలపై ననెడి పద్యమువల్లనే కాక యతఁడిందుకోసమిచ్చిన లక్ష్యాలవల్లఁ గూడ వ్యక్తమగును. దీనికి జంకకుండఁ బ్రవర్తించిన కవిత్వ మెల్ల నొక్కనన్నయభట్టుది మాత్రమే. తిక్కన్నగారు

క. బిగు వెడలక నిలిచిపదుఁగ
నగములు వేతసచయమ్ము నమ్రంబై పె

ల్లగు మూవేగము గడిసి యె
సఁగుఁ బూర్వస్థితిన బ్రదుకు సమకూరంగన్.

అన్న శాంతిపర్వము 3ఆ. పద్యములో నతిక్రమించిన ట్రిప్పుటికినుమా రేఁబది యేండ్లనాఁడే మేము కనిపెట్టియున్నాము. అప లాక్షోజాలలో మావిద్యార్థి యొకఁ డీలాటి ప్రాస నన్నయ్యగారిదానిలోనే యున్నదని చెప్పినట్టును నతనిమాటమీఁదఁ బరిశీలించి చూడఁగా నది కనఁబడినట్టును నప్పు డనుకొనుట తటస్థించినది కాని యిటీవలఁ గొన్నాళ్ళ కవసరమై పరిశీలింపఁగాఁ దిక్కన్నగారి కవిత్వములో దొరకినది కాని యేమికారణమో నన్నయ్యగారి కవిత్వభాగములో దొరకినదే కాదు. నన్నయ్యగారికి సర్వవిషయాలలోను నొక్క సంస్కృతసమాసగ్రథనములోఁ దప్పఁ దిక్కన్నగారు తీసిపోయెడివారు కాకున్నను 15పర్వాలు రచించినవా రవుటచేత నీలాటి వేవైనను గావలసినచో నీయనదానిలో దొరకును గాని యాయనదానిలో దొరకవు. యావద్గ్రంథము నొక్క నన్నయ్యగారి చేతిమీదనే పూర్తియయిన ట్టయిన నీలాటి విశేషాల కన్నిటికి నప్పు డాయనగారి రచనయే గుతికావలసివచ్చెడి దేమో ? ఏలాగయిననేమి తావన్మాత్రముతో నంతరించుటచేతఁ బురిటిలోఁ బోయిన ప్రబుద్ధుఁడు మహాగుణశాలి యనెడి ప్రతిష్ఠ యాయనగారికి దక్కినది అయి సందర్భాలన్నియు బాగుగ్గా పడియుంబోసియే దేవీభాగవతపీఠికలో "ఎన్నిమో దోసముల్, బోసఁగు నన్నయకన్నఁ దిక్కనకు, అల్పుండొనె తన్మాత్రలో ?" అని మేము వ్రాయవలసివచ్చినది. వ్రాసినవాం డ్రమిద్దఱమైనను నిప్పటి కింకను బ్రాణముతో నున్నవాఁడను నేనుగనుక నన్నును జచ్చి స్వర్గములో నున్న తిరుపతిశాస్త్రిగారి స్థానములోఁ దాదృశావస్థలోనే యున్న నన్నయ్యను...అభిషేకించి గుంటూరు డి. విమర్శకులు 78 సంవత్సరాల వయస్సులో నున్న వయోవృద్ధులు...ఎన్ని యాయనకఁ గంతపాతముగా నున్నవో యన్నిటిటును దిట్టి "నీ వెంతదుర్మార్గుఁడవు ? తిక్కన్న కున్న పేరు తెగఁదెగ్రించి నన్నయ్య కిచ్చెదవా" అనుచుఁ బరాక్రమించుచు నాకేమో నన్నయ్యగారు చుట్టమైనట్టును దిక్కన్నగారు విరోధియైనట్టును నపవదించుచు 116 పేజీల డెమ్మీసైజుపుస్తకము నితరు లాలిట్టు పఠించరని సొంతద్రవ్యముతోనే పాచ మచ్చువేయించినారు. మహాకవు లెవ్వరికి నొకమాదిరిచుట్టఱికము కలిగియే యుందురు కాని యొకరికి వారును నొకరికి వీరును గారని వేఱే వ్రాయ నక్కఱలేదు. "ఘనమతు లెల్లవారికి నకారణబంధులు గారె సత్కవుల్" అన్నాఁడు సంకుసాలమహాకవి. ఇట్టిస్థితిలో నాయన తిక్కన్నగారిపక్షము నవలంబించి నన్నుఁ బై, అత్తాల పాండిత్యముతో నవమానించుట — కాదు, సన్మానించుటయే యెందుకు సంఘటించినదిరా యని యట్టె యాలోచించుచు నుండఁగా నిన్నమొన్న "అభినవతిక్కయజ్వ" అనెడి బిరుద మాయన సంపాదించుకొనుటవల్ల. సరే. భవిష్యత్కాలములోఁ దన్నామధారిత్వము రాఁబోవునుగనుక... తత్ స్థానాపన్న స్తద్ధర్మం లభతే యనెడి న్యాయాన కాపత్తివృత్తి సరిపోయినదని తుట్టతుదకు సమన్వయించుకొని సంతుష్టి పొందవలసివచ్చినది ... ఈయన భారతమంతయుఁ బాఱఁజదివి దానిలో నుండెడి సంశయాలు లోకానకు లేకుండఁజేసినారని యాబిరుదమును వారి గ్రామములోవా రిచ్చినట్టు పత్రిక

లలోఁ జదివియున్నాను. అట్టి వ్యక్తికి బిగువు నగము, ఎసఁగు ననెడి పదాలతోఁ గూడుకొన్న కందపద్య మర్ధానుస్వారప్రాసకు సంబంధించినది కాంతిలో నున్నది చూచుకోవలసినదని వ్రాయఁగా నది నేను దబాయించినట్లుగా భావించి యీమధ్య యేదో కొంత తొందరపాటువ్రాఁత వ్రాసియున్నారు. భారతము చదివియే యున్నను నాయన యీదృష్టితోఁ జదివియుండలేదనుకొని యీవ్రాఁతకును నూరకుండి మీరే మరల శ్రద్ధగాఁ జూచుకొనుఁడు, కనఁబడుననిమాత్రము వ్రాసియున్నాను. పూర్వపుఁ బ్రతులలో నిప్పుడును నాపద్య మాస్వరూపముతోనే యున్నదికాని యిప్పటిప్రతులలోఁ బద్యము మార్చబడలేదు కాని టిప్పణిలో "ఎస గొనుఁ బురాస్థితిన" అనెడి పాఠాంతరప్రాయమైన యక్షరాలతోఁ జేరియున్నది. ఎసఁగుఁ బూర్వస్థితిన యనెడి పాఠములో నున్న ప్రాసచిక్కిప్పుడు తప్పటకు సంస్కర్తలు దిద్దిన దిద్దుఁబాటుగానే యిది కనఁబడును. ఈలాటి వెన్నో యిటీవల మార్చఁబడినవి. మార్చినను చిక్కులేదు కాని మార్చకపూర్వ మావ్రయోగా లొరవడిగాఁ బెట్టుకొని ప్రవర్తించిన కవివరంవర గతి యేమికావలసివచ్చునో నాకు బోధపడుట లేదు కవిత్వము రసవంతమైనదయిన నీ నీహారలేశాలవల్ల దాని నధఃకరించెడి ప్రాజ్ఞులనుచు నుండరని యందఱు నెఱింగినదే. అందులోఁ బ్రథానపదార్థము రసము లేని పద్ధతి నెన్ని నియమాలు పెట్టుకొని యెంతవిభూతి ధరించి యెన్నిస్నానాలు చేయుచు నొంటికాలి బొట్టనవ్రేలి మీఁద నిల్చుండి వ్రాసిన కవిత్వమైనను నది బయటికి రాదు. పద్యము చదువుకొనునప్పటి కల్లఁ జల్లఁగాఁ జెవికి

ఉ. ఎందఱు దేవతల్ చనిరి ? ఎందఱు తాపసు లట్టె భ్రష్టులై ?
రెందఱు రాజు లేగిరి ? మఱెందఱు యోగులు జోగులైరి ? గో
విందుని పాదపద్మములు వీడని భక్తి భజింపనేర; కా
చందము నొంద కీవు మనసా ! హరిపాదము లాశ్రయింపుమా.

అన్న పద్యము మాదిరి నెక్కడి దైనఁ బై నియమనిష్ఠలుగాని జపతపాలుగాని తుదకుఁ గులముగాని యింకను నింకను బోఁగా జన్మముగాని యెవ్వరును విచారించరు.

కం. గంధాళ్య భూండమై యావంధీముంఢిల డిమ్మి వహ్వారె మనకుఁ
జంఢాల్ భుసుండులకు ... ...

అన్నమాదిరి కవిత్వమే యయినది పైని సూచించిన నియమనిష్ఠలు శతగుణముగా నున్న కవీశ్వరునిదే యయినను నెవ్వరు నాదరించనే యాదరించరన్నది పరమసిద్ధాంతము. పద్యమందున్న జీవకవిత్వమే చదువరుల కుపాదేయము గాని యాకవి బీదవాఁడా జమీందారా పాత్తరలు పట్టెడివాఁడా యన్న విషయాలనుగూర్చి చర్చించెడి సహృదయులనుచు నుండరని నేను లేశమును విశ్వసించను. పొట్టకోస మేదో దేవులాడును. కుక్కదానముపట్టి కుటుంబము రక్షించుకొమ్మన్నారుగా పెద్దలు. ఏదోప్రసక్తి తగిలి నిన్నమొన్న రచించియున్న గోదేవియనెడి ప్రబంధములో దీనినిగూర్చి యీవిధముగా నుద్ఘాటించినాను.

ఉ. పొత్తర లెత్తనీ, బికిరముల్ దిననీ, కులమెల్లఁ బొల్లనై
రిత్తకు రిత్తగా ధరఁ జరింపఁగనీ, జనిపట్ల నేదొ కిం
చిత్తగుపట్టనీ మెతక, జీవకవిత్వము చెప్పు మేటి కీ
చెత్తకు లంకెయుం గలదె? చెప్పఁడె మున్ బుచివెంకు తేనితో.

ఈబుచ్చివెంకటేవరు? ఆతఁడేవరు? అనిన మరలఁ దీఁగదీసిన డొంక కదలును గాఁబోలు! ఆతఁడు శ్రీ వాసిరెడ్డి వెంకటాద్రినాయుఁడుగా రనెడి పేరుతో దిశలు తెల్లవాఱిన ధర్మప్రభువు. బుచ్చివెంకు వేశ్యాకులజుఁడు. ఆతని సంస్థానస్థుఁడైన బ్రాహ్మణకవు లేదో సందర్భములో నాకవి కులము నెత్తుకొని ... హృదయదౌర్బల్యమును బ్రకటించుకోఁబోఁగా నప్పు డాకవి

ఉ. పన్నిన సత్ప్రబంధమున బాగును నోగును జూడ కూరకే
మన్నన మాలి మాకొలము మాట దలంతురు. చేమకూర వెం
కన్నకు లోపమేమి? కులమా కవనానకు? వెంకటాద్రిరా
జన్న! గణించి మీరలు దయామతిఁ జూచిన నాకుఁ జాలదే?

అనుచు నాకవులకు వాగ్బంధము కలిగించినట్లు జయంతి రామయ్యపంతులవారు సంపాదించియిచ్చిన రికార్డువల్ల విజయవిలాసగ్రంథకర్త యదివఱలో నార్వేలనియోగి కులజుఁడనుకొని ముప్పదియిద్దఱునియోగుల జాబితాలోఁ బఠించినది పొరపాటని తేల్చుట జరిగినది. దానికిఁ దథ్యముగా విజయవిలాసపు గద్యలో నమాత్యపదము తండ్రికే కాని తనకు వేసికోకపోవుటవగైరా లుపోద్బలకాలయి తుట్టతుదకుఁ జేమకూర వెంకటకవి లక్ష్మణామాత్యుఁ డుంచుకొన్న ధన్యరాలి పుత్రుఁడని తేలినది. అతని పీఠికలో నున్న యంజలిఘటించి-వగైరాలను బట్టి మేము కులవిషయములో ననుమానించి యే నియోగిమహాకవియు నిట్టి దైన్యపుఁ బ్రసంగ మెక్కడను జేసినట్టు లేదు కాబట్టి యీకవి నియోగి యగునా కాడాయని కొంత సంశయము సూచించునప్పటికి మా పోలవరపు జమీందారుగారు విలాసార్థముగా మాకవిని మీ రన్యథాకరించి మా గౌరవానకు భంగము కలిగించుచున్నారే యనుచుఁ జమత్కరించుచు వచ్చెడివారు. తుట్టతుదకు మాయనుమానమే స్థిరపడి యమాత్యపుత్రత్వము మట్టుకు స్థిరపడినను నమాత్యత్వము లేక పోవుట తటస్థించినది. భవతు. ఈమెతక స్థిరీకరింపఁబడ్డ తర్వాత నతని కవిత్వాన కేమనియు న్యూనత్వము కలిగినదని చెప్పెడివా రున్నారా? ఉండిననో? అట్టిచేదస్తులు కవితావిమర్శకుల పంక్తిభోజనాన కిప్పుడే కాదు, ఎప్పుడేనియు నర్హు లగుదురా?

—♦ భాషోద్ధారక వావిళ్ళ వేంకటేశ్వరశాస్త్రులుగారికి
వెంకటగిరి విద్యార్థిసంఘమువా రర్పించిన సన్మానపత్రము ♦—

(కార్యదర్శి యస్. వి. నరసింహారావు, బి. యే. బి. యల్. గారు)

మహాశయులారా!

మన యాహ్వానముపై నీపురమునకు విచ్చేసి మన యాతిథ్యము స్వీకరించిన ... శ్రీ వావిళ్ళ వేంకటేశ్వరశాస్త్రులుగా ... రిపేరు బ్రత్యాంధ్రునకు నపరిచితము కాదు.

దేశమునకైతేనేమి భాషకైతేనేమి ... రాజకీయసంస్థలకైతేనేమి వీరొనర్చుచున్న సేవ యగ్రగణ్యము. కావున ... వీరి విషయములో మన మెంత చేసినను జంగ్రనకు నూలుపోగువంటిదే యగును. 80 సంవత్సరములకుఁ బూర్వము మద్రాసులో ... వావిళ్ళ రామస్వామిశాస్త్రులు ... గారు ... శ్రీమద్రామాయణము భారతము భాగవతము, ఉపనిషత్తులు బ్రహ్మసూత్రములు మనుస్మృతి మున్నగు గ్రంథములును భారతము భాగవతము ... మనుచరిత్రము మొదలుగాఁ గల పెక్కాంధ్రగ్రంథములను బ్రకటించి భాషాద్వయమున కపరిమితసేవఁ జేసియున్నారు 30 సంవత్సరముల ... నుండి ... అనేక తాళపత్రగ్రంథముల ... ప్రకటించుటయే వీరు సాధించిన మహాకార్యము. తులసీదాసవిరచితమగు హిందీరామాయణము బాలగంగాధరతిలకప్రణీతంబగు మరాఠీగీతారహస్యము మున్నగు గొప్పగ్రంథములు మన యందుబాటులో నుండునట్లు చేయఁబడుటకు వీరే కారకులు. ఇదే కాక ద్రవిడభాషాగ్రంథముల నాంగ్లానువాదములతో సవ్యాఖ్యానములను సంస్కృతగ్రంథములను వీ రీనడుమఁ బ్రకటించుచున్నారు ఇంతేమిటికి? వావిళ్ళవారివద్ద దొరకని పుస్తకమే లేదు. వీరి...పుస్తకము లన్నియు రైలుబండ్లలో నమ్మెడి పుస్తకములవంటివి కావు ఎన్నడో...రచించిన...వివిధగ్రంథరాజములను బహువ్యయప్రయాసల లెక్కింపక సేకరించి ప్రకటించి పూర్వకవుల ప్రతిభను...పలు గ్రంథముల వ్రాయించి ప్రకటించి వర్తమానకాలపండితుల పాండితిని లోకమున వెల్లడించుచున్నారు...వీరు ప్రచురించిన గ్రంథములలో నేదో యొక్క గ్రంథము లేని గృహముగాని గ్రామముగాని యాంధ్రదేశములో నుండదనియే నా గట్టినమ్మకము. నాగరాక్షరముల నభ్యసించని యాంధ్రపండితులకు వావిళ్ళవారి ముద్రణాలయమే శరణ్యము...వీరిని...కీర్తించని యాంధ్రుఁ డుండఁడనియే నావిశ్వాసము...ఇది గాక... ఆంధ్రభాషలోఁ ద్రిలింగ ... ఆంగ్లమున Federated India, అఱవమున బాలవినోదిని...పత్రికల...నిర్వహించుచు...న్నారు ఏవిద్యార్థికో యేకవికో యేపుస్తకభాండాగారమునకో యేసంస్థకో వీరు సహాయము చేయని దినమే లేదన్న నతిశయోక్తి గాదు. వీరు పచ్చయప్పకళాశాల ... కేకగ్రీవముగా నధ్యక్షపదవి కెన్నుకొనఁబడి కళాశాలాచార్యవర్గముయొక్కయు విద్యార్థిబృందముయొక్కయుఁ బ్రేమగౌరవములకుఁ బాత్రులగుచున్నారు మదరాసు విశ్వవిద్యాలయమునకు సెనేటరుగాను చిదంబరము, అణ్ణామలై యూనివర్సిటీలకు: తెలుఁగుపరీక్షాధికారిగాను మదరాసు కార్పొరేషను వారిచే Andhra Chamber of Commerceకు సభ్యులుగాను నెన్నుకొనఁబడుట వీరి యోగ్యతాగౌరవములకును... బలుకుబడికిని సాక్షి వీరు రాజకీయములలోఁ గూడ వెనుకంజ వేయులేదు. రాజకీయనాయకులలోఁ బ్రముఖులగు శ్రీ బాలగంగాధరతిలకుగారు...డాక్టరు, అనీబిసెంటు వీ ఓ చిదంబరపిళ్ళ సి. ఆర్. దాసు బాబు శ్రీ అరవిందఘోషు...టంగుటూరు ప్రకాశము...గారు మున్నగు యోధానుయోధులతోఁ గలసి దేశసేవకూడఁ జేసియున్నారు. ఒకనాఁడు కాంగ్రెస్సు నధ్యక్షపీఠము నలంకరించినట్టియు హిందూదేశపు గొప్పన్యాయవాదులలో నొకరును నయిన యస్. శ్రీనివాసయ్యంగారికి వీరు కుడిభుజమువంటివారు. రాజకీయములలోఁ దీవ్రవాది. రాజకీయములలో వీరు పూర్తిగా దిగియుండిన నేమంత్రియో లేక కవున్సిలు ప్రెసిడెంటో తప్పక యయియుందురు కాని ... పదవులకుఁ బ్రాఁకులాడువారు గానందున ఫలాపేక్ష

రహితమగు భావముతో నత్యంతోత్సాహముతో నాఁటినుండి నేఁటివఱకు సేవ చేయుచున్నారు ... ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశముగారికేమి దేశోద్ధారక శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారికేమి రైటానరబిలు వి. యస్. శ్రీనివాసశాస్త్రిగారికేమి సర్ కే. వి. రెడ్డినాయుఁడు శ్రీ పిఠాపురము మహారాజా మున్నగు ప్రముఖులకేమి హిందూ స్వదేశమిత్ర మదరాసుమెయిలు ... పునహా కేసరి పత్రికాసంపాదకులకేమి గొప్పగొప్ప ప్రభుత్వోద్యోగులకేమి వీరియందు... గౌరవముకూడఁ గలదు. ఈవిలోఁ బ్రస్తుతము కాశీనాథుని మఱపించుచున్నారు. వీరు సద్బ్రాహ్మణులనుటకు సదాచారశీలతయే సాక్షి నిష్పక్షపాతులనుటకు సనాతన...ల వాద ... ముల ... పరిచరించుచుండుటయే సాక్షి. దాతృత్వము ప్రియవక్తృత్వము ధైర్యము, ఉచితజ్ఞత ... సహజగుణము లనుటకుఁ బండితపామరలోకమే సాక్షి. ఇట్టి వీరికి సంస్కృతాంధ్రాది దేశభాషాసేవాకార్యనిర్వహణధురీణయను బిరుద మెంతయుఁ దగినదని నానమ్మకము. ఇట్టివీరిని మనము సన్మానించుటవలన సారస్వతపూజయుఁ గృతజ్ఞతాపూర్వక స్వధర్మనిర్వహణముఁ జేసినవార మగుచున్నాము. మఱవంగావలదు మేలను నార్యోక్తినిగూడఁ బాటించినవారము గాఁగలుగుదుము. వేయేల? వీరినిగుఱించి చెప్పవలసియున్న నొక గ్రంథ మవలీలగా నగును ... నమస్కృతులతో నామాటలను ముగించుటకుఁ బూర్వము వీరికి శ్రీమన్నారాయణుం డాయురారోగ్యైశ్వర్యములఁ బ్రసాదించుఁగాతమని ప్రార్థించుచున్నాను.

తరువాత ... వేంకటేశ్వరశాస్త్రులుగారు ... క్రింది యుపన్యాసమును గావించిరి.


... విద్యార్థిసంఘసభ్యులకును ... పౌరులకును వందనములు ... నాకు ... సన్మానపత్ర మొసంగి గౌరవించిన విద్యార్థిసంఘమువారికిఁ గృతజ్ఞుఁడను. భాషోద్ధారకుఁ డనని సారస్వతపోషకుఁడనని యాంధ్రభాషాభిమానినని మోయరాని బిరుదుల నెన్నింటినో నాటకకళానురక్తులును భాషాసేవకులును నగు నీసంఘమువా రతిశయోక్తులతో నాకుఁ బలఁబ్రోనర్చిరి. ఇందుకు ముఖ్యకారణము ... నాపైఁగల యవ్యాజానురాగమే... కాని నేనుజేసిన ఘనకార్యమేది? ... తోఁటమాలివని నిర్వర్తించుచు ... న్నాను...ఆంధ్రభారతి నన్నయాదికవీంద్రుల నాఁటినుండియు రాజపోషితము దేశమున రాజకీయపరిస్థితులు మాఱినను ... తెనుఁగుదేశమునఁ బ్రాచీనరాజవంశము లెన్నియో నిలిచియున్నవి. ఆప్రభువులు కొంతకాలము పూర్వసంప్రదాయములను వదలక సారస్వతపోషణ గావించుచుండిరి కాని కాలవైపరీత్యమువల్ల నీస్థితి యుటీవలఁ బాలుమాలాయెను. ఈవేంకటగిరిసంస్థానమునుగూర్చి కొన్నిమాటలు చెప్పఁదలఁచితిని. విద్యాపారంగతులై సార్థకబిరుదాంకితులై మెఱసిన సర్వజ్ఞసింగమనేని నేఁడు స్మరించుట విధి... ఈప్రభువు రసికత నిలుచున్న పాటున విషమసమస్యల నూటెంటిఁ బూరింపఁ గవీంద్రులఁ గవియించుటయుండే కాక యభీష్టముల నెఱవేర్చిపంపుటలో...వెల్లడియగుచున్నవి. కి. శే. ... శ్రీ రాజగోపాలకృష్ణయాచేంద్రులవారు తమగ్రంథములయందు సమాదరము వహించి తమ్ముఁ బలుమాఱు సత్కరించిన విద్వత్ప్రకాండులును సుకవిమిత్రులును నని కళాప్రపూర్ణ మహోపాధ్యాయ శ్రీ వేదము వెంకటరాయశాస్త్రిగారే

తెలిపియున్నారు... అనుశ్రుతముగ నీసంస్థానప్రభువులు కవుల లేమిడిని బాపుటలో రసికతను నుదారతను భాషాభిమానమును వ్యక్తపఱచియున్నారు. ఇట్టిసంస్థానమున నేఁడు భాషాపోషణము కొఱవడియున్నదని చెప్పుటకు సాహసించుచున్నాను ... కార్యపరంపరలో విశ్రాంతిలేకపోవుటవల్ల నీలోపేర్పడియుండవచ్చును... ప్రభువులు నామాట లన్యథా భావింపరని తలంచుచున్నాను. తెనుఁగుదేశమందలి ప్రభువుల దృష్టి భాషాపోషణపైఁ ద్రిప్ప శ్రీవేంకటగిరిప్రభువులు ముందు నిల్చి సారస్వతపోషణ గావింపవలెనని యాశించుచున్నాను. ఇది యీసంస్థాన ప్రాచీనసంప్రదాయము గావునఁ గొంత చెప్ప సాహసించితి. ప్రాచీనశృంగారప్రబంధములపై నిటీవల నధికారులు విధించిన నిషేధమును దొలఁగించుటకు నేను గొంత కృషి సాగించుచున్నాను గాని యీవిషయమునఁగూడ శ్రీ వేంకటగిరిప్రభువులు ముందువలె సహాయపడినచో నీనిషేధము తొలఁగియుండునని నేనే కాక యితరులుగూడ భావించుచున్నారు ... ఆంధ్రులకు మఱొక దైనికపత్రిక యవసరమని మీరు సూచించితిరి. ఇది యవసరమే కాని యిప్పుడున్న యాంధ్రపత్రికకు సంపూర్ణమగు పోషణలేని స్థితిలో రెండవపత్రిక యేర్పడుటవల్ల లాభముండదని తోఁచుచున్నది. తెలుఁగువారు విద్యుక్తకార్యములఁ జక్కఁగ నిర్వహించినచో మఱికొన్నిపత్రిక లవసరమే కాని యిప్పటి స్థితిలో రెండు దినపత్రికలు సాగుట కష్టమని తలఁచుచున్నాను. ఎన్నియో యఱవ దినపత్రికలు చక్కఁగ సాఁగుచున్నవి కాని తెనుఁగుపత్రికల కిట్టియాదరణ లేదని విన్నవించుచు నాయుపన్యాసమును విరమించుచున్నాను...

—♦ కూటస్థవిషయము ♦—

ఈక్రిందివంశవృక్షమును దిలకించి పై సునందనాబాయిని లక్ష్మణశర్మకిచ్చి పెండ్లి చేయవచ్చునా యనువిషయమున ధర్మశాస్త్రవేత్తలు దగునుత్తర మీయఁ బ్రార్థితులు. పిల్లతండ్రి దత్తుఁడగుట గమనింపవలెను.

విధేయుఁడు,
ఓరుగంటి శివరామశాస్త్రి.



గౌతమసగోత్రము

ప్రవర:— ఆంగీరస, ఆయాస్య, గౌతమ॥ త్రి.

—• అర్జునుఁడు •—

(శతావధాని శ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు)

ఈతనిగుఱించి భారతములో వ్యాసులవా రనేకఘట్టములలోఁ జక్కఁగా వివరించియున్నారు. కవిత్రియము వారేమి తదితరులేమి యనువదించుటలో వ్యాసులవారి యభిప్రాయాలకే ప్రాధాన్యమిచ్చి ప్రవర్తించినారు. తిక్కన్నగారిపాత్ర కేదో కొంత స్వకపోలకల్పితమును జేర్చి వన్నెపెట్టియున్నారని యిప్పటి విమర్శకులు కొందఱు వ్రాయుచున్నారు. మఱికొందఱు నన్నయ్యగారి ద్రౌపది తిక్కన్నగారి ద్రౌపది యనుచు భేదముకల్పించినట్లే యీవిషయములోఁ గూడ విడఁదీసి వ్రాసెడివా రున్న నుందురేమో ? నామట్టు కనువాదకు లందఱును ప్రధానాంశాలకు మాతృకానుసారులే కాని స్వకపోలకల్పకులు కారనియే తాత్పర్యము.

ఇతని జీవిత మెంతపరిశీలించినను నొడుదుడుకులు లేకుండ నిహపరవిరుద్ధము కాకుండ నడిచినట్లు కనఁబడును. కర్ణునికన్న నితఁడు బాహుబలములోఁగాని యితర విషయాలలోఁగాని యధికుఁడు కాకపోయినను దైవబలమువల్ల నతని నితఁడు జయించఁ గలిగినాఁడు. తల్లినిబట్టి యిద్దఱును గౌంతేయులే. తండ్రినిబట్టి యొకరు సూర్యతేజస్సు రెండవవా రింద్రతేజస్సు. అందుచేత వీరిలోవీరికిఁ దారతమ్య ముండవలసిన ప్రసక్తి లేదు. సహజకవచకుండలములువగయిరా కొన్ని కర్ణునికే యాధిక్య మాపాదింపఁగలవు వయిగా నింద్రతేజస్సును మించును సూర్యతేజస్సు.

శ్రీకృష్ణభగవానుఁ డర్జునునికిఁ బ్రాపకముగా నుండి యెంతదుర్ఘటకార్యము నైనను నెఱవేర్పించుచు వచ్చినాఁడు. ఇతని శీలమును బరీక్షించవలసివచ్చిన గురూన్ హి హత్వాహి మహానుభావా ననెడి ఘట్ట మొక్కటే చాలును. ద్రోణవధఘట్టములో భీముఁడు చాల ననుచితముగాఁ బ్రవర్తించినాఁడు కాని యితఁడు నిర్విణ్ణుఁడై స్తబ్ధుఁడుగా నుండిపోయినాఁడు. భగవద్గీత విశ్వరూపాధ్యాయములో వారువా రందఱును ముందే హతమయియున్నట్టు చూపియున్నను నబద్ధమాడి వధించుట యపకీర్తికరమని పాపమర్జునునికిఁ జాల దుఃఖముగానున్నది. ధర్మరాజునకు దుఃఖముగా నున్నను దప్పనిసరియయి యబద్ధమాడియున్నాఁడు. అర్జునుఁ డనుమోదకులలోఁ జేరినట్లయినది. చత్వార స్సమభాగినః కనుక నితఁ డెంతతప్పించుకొన్నను నితనికిఁగూడ నాపాపములో నంతోయింతో భాగము తప్పదు.

ఎదుటిపక్షములోఁ జిరకాలమునుంచి యుండుటచేత ద్రోణాచార్యులాపక్షమున యుద్ధమునకు వచ్చినాఁడే కాని యపలక్షణము లేవియుఁ గనఁబడలేదు. అన్నాళ్ళుయుద్ధము చేసినప్పటికి నొక్క యస్త్రమునుగూడ వాడినట్టులేదు. సామాన్యపు టూఁచలతోనే నేఁటి కోయదొరలు వేఁటాడినట్లు ప్రతిపక్షుల బలమును వేఁటాడినట్లు కనఁబడును. అశ్వత్థామ తొందరమనిసి. నారాయణాస్త్రమువగయిరాలు వాడుచు వచ్చినాఁడు. శత్రుపక్షీయుఁడనెడిది యొక్కటి తప్ప ద్రోణునియం దితరదోషా లేవియు మందుకేనియుఁ గనఁబడవు. ధీరోదాత్తనాయకుఁడైన యర్జునుఁడు నిర్దోషియు గురువు నయిన ద్రోణుని గపటమార్గ మవలంబించి వధించుటకుఁ జేసెడి దురాలోచనలో నేల పాలుగొనఁగలఁడు పాపము? తటస్థుఁడుగా నుండిపోయినాఁడు. అలా గున్నను

వంతో యింతో యపకీర్తి యర్జునునికిఁగూడ సంఘటించినది. అపకీర్తియనిన జీడి వంటిది. దానికిఁ గొందఱు ప్రాజ్ఞులు సంశయింపరుగాని చాలమంది సంశయింతురు. అసత్యమునకు వెనుదీయని పురుషుఁడే పాపానకును వెనుదీయఁడనియే చెప్పవలసివచ్చును. అలంకారా లన్నింటికి నుపమాలంకారమే పునాదిగా నుండును. అలాగే యసత్య మన్ని పాపాలకుఁ బునాదియనిన నొప్పుకోనివా రుండరు. వ్యభిచారము తప్పెందుకైన దనఁగా నందులో నంతర్వ్యాపిగా నసత్య మున్నది. కనుకనే ధర్మేచ, అర్థేచ, కామేచ, ఏషా నాతిచరితవ్యా యని పురోహితుఁడు పెండ్లికొడుకుచేతఁ బిస్మ్రటననిపించెడి వాక్యానకుఁ బునాదివేయును. తరువాతఁ బెండ్లికూఁతు శిరస్సుమీఁద నుంచిన చేయి యాలా గుండఁగానే నాతిచరామియనుచుఁ బ్రమాణముచేయును పెండ్లికొడుకు. ఈ లాగు ప్రమాణముచేసి దీని నతిక్రమించుటపేరే వ్యభిచారమందురు. దీనిని మేము లక్షణా పరిణయములో నీలాగు చమత్కరించినాము.

ఉ. నాతిచరామి యన్న వచనార్థ మెఱుంగునొ లేదొ యమ్మురా
రాతి వరించి యచ్చెలిశిరమ్మున హస్తము వెట్టి బిట్టు ప్రే
మాతిశయమ్మునన్ గురువరానుమతిం బరియాణు వేలపై
చేతులఁ దక్కు కాంతలఁ ద్యజింపఁదలంచెనొ లక్షణార్థమై ?

భగవంతుఁడు కర్తుమకర్తు మన్యథాకర్తుం సమర్థుఁడు. అతని ప్రవర్తన మనకుఁ గొన్నియెడల ననుసరణీయమే యయినను గొన్నిసందర్భములలోఁ గాదు. దీనినిగుఱించి యింతమాత్రమే వ్రాసినఁ జాలదు.

అర్జునుఁ డసత్యమునకు బొత్తిగ నోడఁబడెడివాఁడు కాఁడన్నది మనకుఁ బ్రస్తుతము. అర్జునుఁడే కాఁడు. నలుగురిలోఁ దలయెత్తుకొని జీవింతమనెడి యేపురుషుఁడుగాని యే స్త్రీగాని యసత్యమన్న దూరముగానే యుండవలెననుకొందురు కాని కామ క్రోధ లోభ మోహ మదమాత్సర్యము లనఁబడెడి యంతశ్శత్రువర్గ మాఱింటిలోను దుట్టతుద నున్న మాత్సర్యము (కట్టుడల) అనెడిది వాటికిఁ గాళ్ళుచాఁచుకొన్న స్థితిలోఁగూడఁ గొందఱిని వదలక పట్టుకొని పీడించును. స్వకార్యము సాధించుటకోసము మాత్సర్యము కొన్ని యకార్యాలు చేయించును ఆ యకార్యాలలో నబద్ధమాడించుటకూడఁ జేరును. ధర్మరాజు మహాకార్యమును సాధించవలసివచ్చినది. దానికి ద్రోణాచార్యు లడ్డము తగిలినారు. ఆయనను వధించవలసివచ్చిన నసత్యమాడుటతప్ప గత్యంతరము లేకపోయినది. అయినప్పటికి నసత్యమాడుటకుఁ జొరవ చేయలేకపోయినాఁడు, అట్టి సందర్భములో సర్వధర్మస్వరూపుఁడైన భగవంతుఁడు ప్రోత్సహించి యాకొంచెముఁ బలికించినాఁడు. ఈపని వార్ధక్యములోఁ జేసినది కాదు ధర్మరాజు. వార్ధక్యములోనున్న భీష్మద్రోణులు ముక్కుసూటిగాఁ బ్రవర్తించి భౌతికశరీరమును యుద్ధరంగములోఁ ద్యజించి యత్యుత్తమమైన కీర్తిశరీరమును సంపాదించుకొన్నారు. పండితులకును గవులకును ధర్మరాజుకన్న భీష్మద్రోణులే యనుసరణీయులు. అట్టి స్థితిలో నకించిత్కరమైన స్వల్పవిషయములకుఁగూడఁ బండితు లసత్యవాదములకుఁ దిగఁగూడదు తద్ద్వారమునఁ దమ ప్రతిపక్షులను జయించఁగలిగినను నది కీర్తిశరీరమును గళంకితము జేసెడిది కావుట చేత నభినందనీయముగా నుండదు

క్షత్రియులలోఁ గ్వాచిత్కముగా సాత్వికులు లేకపోలేదు. కాని వారి కది ప్రధానగుణముమాత్రము కాదు. అదేవిధముగా బ్రాహ్మణులలో రాజసులును నుందురు కాని వారికి సత్త్వము ప్రధానము. ఎంత పరిశీలించినను సత్త్వగుణమునకున్న మంచి యితరగుణములలో నున్నట్టులేదు యస్మాన్నోద్విజతే లోకో లోకాన్నోద్విజతే చ యః యని గీతలోఁ జెప్పఁబడ్డ లక్షణము సాత్త్వికులకే ఘటించును కాని యితరులకు జన్మశతమునకుఁగూడ సంఘటించదు. తమోగుణమునుగుఱించి వ్రాయ నక్కఱలేదు. అంత పాపిష్ఠగుణమనుచు లేనే లేదు. దానితోఁ జేరినఁ బ్రతిదియుఁ జండాలమైపోవును. చూడుఁడు. భక్తి మంచిది కాదని యెవరును ననరుకదా! అట్టి మంచివస్తువు కూడఁ దమోగుణముతోఁ జేరిన నెందుకును బనికిరాక యధోగతికిఁ గారణముగాఁ బరిణమించును. రావణకుంభకర్ణాదుల భక్తి తామసము కావుటచేత నేకదా వాండ్రకే కాక యది లోకానకుఁగూడ ననర్థకారణముగాఁ బరిణమించినది! అయిన నసలు తమోగుణమనుచు నుండకుండనే దేహయాత్ర నడుపుకొనుటకు శక్యమగునా యని కొందఱు ప్రశ్నింతురేమో? వాతపిత్తశ్లేష్మములవలెనే సత్త్వరజస్తమోగుణములును బ్రతివ్యక్తిని నంటియుండఁగలవు. ఎవరు సత్త్వగుణమునకుఁ బ్రాధాన్యమిచ్చి వర్తింతురో వారిని సాత్త్వికులందురు అలాగే తక్కిన రజస్తమోగుణములకును జూచుకొవలె. విష్ణువు త్రిమూర్తులలో సాత్త్వికుఁడగుటచేతనే యాయన భక్తులుకూడ సాత్త్వికులే యగుదురు. శివుఁడు తామసుఁడని గ్రంథములే యొప్పుకొనఁగలవు. అందుచేత నాయనను బూజించెడి భక్తులలో నందఱును గాకపోయినను జాలమంది తామసులుగానే యుందురు. ధ్రువుఁడు మొదలైనవారిని రావణుఁడు మొదలైన వాండ్రను గ్రమముగాఁ బైని యుదాహరించిన రెండుసందర్భాలకు నుదాహరణముగాఁ జూచుకొవలె. అసలు తమోగుణప్రకృతిగలవారి కది యెప్పుడును బాధించుచునే యుండును. రాముఁడు శ్రీమన్నారాయణమూర్తియవతారమేయనియు సీత సాక్షాత్తు మహాలక్ష్మీస్వరూపమే యనియు రావణాసురుఁ డొప్పుకొనుచుఁ గూడఁ దమోగుణప్రధానుఁడగుటచేతనే సర్వసంసిద్ధమైన సమయములోఁ దనకు నీతిచెప్పిన మండోదరికిఁ దనమాత్సర్యమును బ్రకటించుచు జవాబిచ్చియున్నాఁడు.

చ. ఎఱిఁగియెఱింగి మున్న తఁడె యొగ్గొనరించినదానికై కదా
చెఱగొనివచ్చితిం బిదప సీత; వృథాకథ లింక నేల ?...
... బ్రదు కింతలీయనె? ఖరాదుల చావున కేమిగాని నీ
మఱఁదలిబన్న మేపగిది మానిని! ఈఁగుదు సంధిచేసినన్ ?

రావణుఁడు పండితుఁడుగాఁడని యెవరేని చెప్పఁగలరా ? భక్తుఁడు కాఁడనఁ గలరా ? అయిననేమి ? రాముఁడు తనకు మహోపకారముచేయుటవల్ల మన స్వాతంత్ర్యకాలమందుఁగూడ మాత్సర్యమునకు వశమై మంచిత్రోవకు రానిచ్చినది కాదనుకొవలె. అతఁడు తన సోదరి నవమానించుటకుఁ దగినంత హేతు వున్నది కాని లేకపోలేదు. ఈ సంగతి రావణుఁడు తెలియనివాఁడు కాఁడు అయిననేమి ? నే నింతగొప్పవాఁడను గదా, నాసోదరి తప్పుపనులు చేసినమాత్రము మానవమాత్రుఁ డవమానించునా యనెడి మాత్సర్య మతనిని బట్టుక పీడించి తుట్టతుద కేమిచేయవలెనో దానిని జేసికాని విరమించలేదు.

శ్రీకృష్ణ భగవద్విషయములోఁగూడ నీమాత్సర్యము వదలనప్పుడితరుల విషయములోఁ జెప్పెడిదేమి ? అందుచేత నరిషడ్వర్గమంతయు దుష్టమే యయినను దుష్టతుదనున్న మాత్సర్యము తుట్టతుదకాలములోఁగూడ వదలనిదగుటచేత మఱియుఁ జెడ్డదనుకోవలె. దీనిని జయించిన పురుషులు లేనేలేరందురు కాని నామట్టుకర్జునుఁ డీమాత్సర్యమును జయించిన మహాపురుషుఁడుగాఁ గనఁబడును. ఎంతో యపకారము చేసిన దుర్యోధనాదులు యుద్ధమునకు వచ్చి సర్వసంసిద్ధముగా నిల్చియున్నప్పుడు భైక్ష్యమపీహ లోకే యనుచు వెనుదీయుటకు మొదలుపెట్టిన పురుషునికి మాత్సర్యమణుమ నున్నదని యెవరనుకొందురు? అనేకులు మహాశూరులు ప్రపంచములో నున్నప్పటికి నితనికివచ్చిన పేరుప్రతిష్ఠ లితరులకు రాలేదు. పార్థ ఏవ ధనుర్ధరః వేయునేటికి? అలపాండవేయుఁబోలు వీరుఁ డిఁకలేఁడు. ప్రతిరఘువీరుఁ డొకఁడు. అన్యాయమన్న నర్జునుఁ డెపుడును వెనుదీయుటయే కనఁబడును. భూరిశ్రవస్సు చేయి తెగఁగొట్టుటవిషయమై యర్జునుఁ డెంతో సంశయించినాఁడు. తప్పనివిధి కావుటచేతఁ దుదకుఁ జేయుటయైనఁ జేసినాఁడు కాని భూరిశ్రవస్సు తన్ను నిందించిన సందర్భములో నెంతో కుంగిపోయి మాటలాడినాఁడు కాని ధైర్యముగా మాటలాడలేకపోయినాఁడు. ఇంచుమించు తన తప్పిదమును స్వాయముగా నొప్పుకొన్నట్టే యాఘట్టము పరిశీలించినఁ దేలఁగలదు. నిజమైన శూరుల లక్షణ మాలాగే యుండెడిని. అంతే కాని తప్పుచేసికూడ దానినే సమర్థించుటకు శూరు లెన్నఁడును ప్రయత్నించినట్టు కనఁబడదు.

కర్ణవధవిషయములో నర్జునుఁడు కొంత శూరధర్మదూరముగాఁ బ్రవర్తించినట్టు కనఁబడఁగలదు కాని బాగుగా నాలోచించుచో నావిషయము సమన్వయమయ్యెడిని. అతని రథచక్రము కుంగుట కేదో శాపము కారణము. అది యెంతయవకాశ మిచ్చి నిరీక్షించినప్పటికిని గుంకుచునే యుండఁగలదు. ఆపద్ధతిని గర్ణవధ జరుగుటకు వీలే లేకపోవలసివచ్చెడిని. అందుచేత నీవిషయ మాక్షేపణీయము కాదనుకొందును. కొందఱు చదరంగమాడుచు నెత్తు లేనపు డాలోచించుచున్నా నుండుమనుచు ననుట కలదు. అది యెప్పటికిని దేలదు.

పరస్పరజయార్థులుగా నుండి పోరాడుచున్నపుడుకూడ నర్జునుఁడు ద్రోణాచార్యులయెడల నెంతగౌరవమర్యాదలు చూపవలెనో యంతవఱకును జూపుచునే యుండెడివాఁడు. భీముఁడుమాత్రము కొంచె మన్యథాగాఁ బ్రవర్తించెడివాఁడు. అందుచేతనే యర్జునునికంటె నెన్నిరెట్లో బాహుబలములో నధికుఁడైనను భీముని కర్జునునికి వచ్చినంత యశస్సు రాలేదు. అర్జునునికన్నను గూడఁ గర్ణుఁడు కొన్నిగుణములలోఁ బూర్తిగా హెచ్చు. సత్యవాక్యతత్పరత్వములోఁ గర్ణుని వేలుపెట్టిచూపుట కవకాశమే లేదు. కుంతి కిచ్చినవరము నతఁడు పాలించికదా ధర్మరాజాదులు నలుగురును జేఁజిక్కినను వదలిపెట్టవలసివచ్చినది! దుర్యోధనునియందతనికున్న యభిమానమున కంతు పొంతు లేదు. అట్టి సందర్భములో నేయకార్యమైనను సరియే చేసి యతనికి జయము సంపాదించవలసియున్నది. అట్టి విషయములో న్యాయముగా వచ్చిన జయమునే పరిత్యజించినాఁడు. ఎందుచేత? తల్లికిచ్చిన వాగ్దానము దాఁటినట్టు కాఁగలదనియే.

ఆ. వె. జీవధనములైనఁ జెడుఁగాక. పడుగాక.
మాటతిరుగలేరు మానధనులు.

ఇతఁడు మొట్టమొదటినుంచి ప్రసుపహావకముచేఁ బైకివచ్చుట తటస్థించుట వల్ల మహారాజకుటుంబమునకుఁ జెందినవాఁడే యయినను ప్రభుభక్తి పాలించఁడనెడి ప్రతిష్ఠకే యక్కర రాఁవలసివచ్చినది లేకపోయిన నర్జునుఁ డితనిని జయించినప్పటికిని గుణగణములలో నితనికి మించినవాఁడనెడి పేరుమాత్రము వచ్చుట కవకాశము లేనే లేకపోయెడిది. ఇప్పుడు దూరదర్శులదృష్టిలో గుణగణానాసందర్భములోఁ గర్ణునికే యగ్రస్థానము రాఁగలదు కాని స్థూలదృష్టులు సర్వమునకు నర్జునుఁడే యగ్రగణ్యుఁడని చెప్పుచుందురు. ఒకరేమి? కుంతీసంతానము ముగ్గురును, కాదు, నలుగురును మాద్రిసంతాన మిద్దఱును వెరసి యాఱుగురును గుణములలో నొకరికొకరు తీసిపోయెడివారు కానేకారు. భీముఁడు కొంచెము తొందరమనిసి ధర్మరాజు చాల శాంతుఁడు కర్ణుఁడు కూడ శాంతుఁడే. కాని యతఁ డవలంబించిన పక్షము దురాలోచనాభూయిష్ఠమగుట చేత నతనిని దుష్టచతుష్టయములోఁ జేర్చి మాటలాడెదరు పౌరాణికులు. నకులసహదేవులు కూడఁ జాల వారవార లెఱిఁగినవారే. వీరందఱికన్నను నర్జునుఁడు చాల దూరాలోచన కలవాఁడుగాఁ గనఁబడఁగలఁడు. దానికి ముఖ్యముగా యుద్ధారంభములో నతనికిఁ గలిగిన వైమనస్యమునే మనము తీసికోవచ్చును. కాని యింతటి దూరదర్శి వివేకి శాంతుఁడు ధర్మరాజుమీఁదఁ గత్తిమాసి దూఁకఁబోవుట యాశ్చర్యమును గలిగించెడిని ధర్మరాజు తన ధనుస్సు కృష్ణమూర్తిచేతి కిమ్మనుట వ్యాజముగా భారతములో నున్నది. ఉండనిండు. కాని దానిని సమర్థించుట కది చాలదనియే నేననుకొందును.

దీనివల్ల నెంతటిమహానుభావులైనప్పటికి నొకప్పుడు తమగుణము వ్యతిరేకించి యకార్యకరణమునకుఁ బురికొల్పునను కోవలసివచ్చెడిని. ఆ యీ విషయములలో ననేకు లనేకవిధములుగా నభిప్రాయపడుచుందురు. అందుచేత నిదే సిద్ధాంతమని యనుటకు వీలులేదు. ప్రమాణానామనేకత్వేపి ప్రమేయస్యైకత్వాత్తన్న వాక్యానుసారము భారతపాత్రిలలో మంచిచెడ్డలు పరిశీలించెడివారిలో నూహాపోహలు భిన్నభిన్నముగా నుండుచుండఁగలవు దుర్యోధనుఁడుకూడఁ బాండవుల విషయములోఁ దప్ప నితరవిషయములలో దుర్మార్గుఁడుగా వర్తించినట్లు భారతములో నెక్కడను గనఁబడదు. ఆ కారణముచేతనే యనుకొందును భారవిమహాకవి యతని రాజ్యపాలనావిషయమును జాలననుకూలముగా వర్ణించియున్నాఁడు ... రిపౌ సుతేపి వా, నిహంతి దండేన స ధర్మవిప్లవం.

ఇత్యాదివాక్యాలు పైసందర్భమును బోధించెడిని. చిల్లరమనుష్యుల విషయము గ్రంథములదాఁక రాదు శారదాబిల్లు నాలుకలు ప్రోలుచున్నప్పటికి నెందఱో దానిని లక్ష్యపెట్టక బాల్యవివాహాలు చేయుచునే యున్నారు. వాండ్రమీఁద నెవరును కేసు పెట్టినట్లేలేదు. చూడుఁడు కొంచెము నామరూపాలు కలవాఁ డెవఁడైనను బాల్యవివాహము చేసిన నేమి కాఁగలదో? అలాగే యీ గ్రామ్యాగ్రామ్యవిచారమనెడి కొంచెము నామరూపాలుకల చరిత్రపురుషులకే కాని తదితరుల కెన్నడును సంబంధించదు అట్టి చరిత్రపురుషులకుఁగూడ యావజ్జీవముఁ బరీక్షాకాలముగా నుండును. ఏదో యొకటి

రెండు ఘట్టములుమాత్రమే పరీక్షాకాలాలుగాఁ దటస్థించెడిని. ఆఘట్టములలోనే వారి వారి పేరుప్రతిష్ఠలకు భంగము రాకుండ వాండ్రు ప్రయత్నించవలసియుండెడిని. ఆలాగు ప్రవర్తించుటచేతనే బలిచక్రవర్తి వగయిరాల పేరు బహుమానస్థానములో శాశ్వతముగా నిల్చిపోయినది. తన రాజ్యమునకు భంగమువచ్చుచున్నదికదా యని శుక్రాచార్యుల మాట విని బలి యసత్యమునకుఁ బాలుపడెడిచో బలిపేరు ప్రాతవడిపోయెడిది. రాజ్యమైనను నిలిచెడిదేమో యనుచో నది యంతకుమునుపే పోయెడిది. సర్వసమర్థుఁడు భగవంతుఁడు పట్టుపట్టినపు డింకొకమార్గముచేత రాజ్యము నపహరించెడిని. మంచి మార్గమే చూపించినాఁడుకాని యామార్గము ననుసరించెడి వ్యక్తులు చాల మృగ్యముగా నుండెదరు. అరిషడ్వర్గ మపమార్గములోకి దింపుచున్నచో సరియైన మార్గమున నిలుచుట యెవరికో కాని శక్యముకాదు. అందులో మాత్సర్యమునుగుఱించి కొంత వ్రాసినాను గాని యన్నియు నాలాటివే. లోభగుణముకూడ దానికిఁ దీసిపోయెడిది కాదు.

చ. ఇడుమను ధర్మశాస్త్రకథ లెన్నియు మిథ్యలు కూడుమాత్రమేఁ
కుడుచుట దుర్వ్యయంబు కొడుకుం బగవాఁ డడుగంగఁజూచుచో

అనుచు నీలోభగుణమును కవికర్ణరసాయనములో వర్ణించియున్నాఁడు. లోభమనెడిది తన సొమ్మును దాను గాపాడుకొనుటలోఁ దృప్తిపడుచో నంతనింద్యము కాదనుకోవచ్చును గాని యంతతో నది శాంతించదు. ఇతరుల ధనధాన్యాదులు తనవిగానే చేసికొనుటకుఁగూడ లోభము ప్రోద్బలముచేసెడిని.

ఆయీగుణములను గూర్చి యెంతవ్రాసినను దేలదు. ప్రపంచములో వీనివల్లనే రాజు లెన్నో డిపార్టుమెంటు లేర్పాటుచేసి లోకసంరక్షణ చేయవలసివచ్చినది కాని యాడిపార్టుమెంటులలో నియమింపఁబడెడి వ్యక్తులుకూడ నీ యరిషడ్వర్గమునకు లోఁబడెడివారే యగుటచేతఁ దుద కదియుఁ జేయఁదగ్గంత యుపకారము చేయలేకపోవుచున్నది.

ఈలాటి ప్రపంచములో నిశితయోగ్యుఁ డెవఁడైనను నుండిన వాఁడు మానమర్యాదలు కాపాడుకొనుట కుపాయ మేమి యనెడి ప్రశ్నకు జవాబుచెప్పుట చాల కష్టము. కాని వాని యోగ్యతను భంగించెడివాండ్రు లోకములో నెంతఉన్నను నౌదాసీన్యమనెడి గుణము వానిదగ్గఱ నుండిన నాయోగ్యతకు నలియుఁ దొలియు నెన్నటికిని గలుగదు.

అర్జునుఁ డౌదాసీన్యము నవలంబించియే కీర్తిపరుఁడై యిప్పటికిని వెలుఁగుచున్నాఁడా యనుచో నీవిషయము రాజసులకుఁ గాదు. సాత్వికులకుమాత్రమే. అర్జునుఁడు జాతిచే రజోగుణప్రధానుఁడు కాక తప్పదు. అట్టివానికి సర్వవిధముల నేదో ప్రవృత్తితోనే యవసరము కలుగుచుండఁగలదు కాని ముక్కుమూసికొని యుదాసీనుఁడుగా

నుండుట యసంభవము. ఇట్టి చిక్కునుల్లంఘనీయమైనది యున్నప్పటికి నాప్రవృత్తిలో న్యాయమార్గావలంబిగాఁ బ్రవర్తించి పేరు తెచ్చుకొన్నాఁడనుకోవలె.

వ్రాసినఁ జాల వ్రాయవలె. ఇప్పటి కింతటితో స్వస్తిచెప్పెదను. మొత్తమే మాత్రము ప్రాజ్ఞత యున్నను నామనీషి యీవేళకు మృతియేని లేవటికి రెండవాడి యభియుక్తోక్తిని మనస్సులోఁ బెట్టుకొని యనృతమునకు భయపడి వర్తించుట యుక్తమనెడిదే యర్జునచరిత్రవల్ల గోచరించెడి పర్యవసానము.

—♦ నిమ్మపండువలన సౌందర్యము ♦—

భగవంతుఁడిచ్చిన రూపమును వృద్ధిఁబొందించుకొనవలెనని కోరినచో నిమ్మపండు చాల సహాయము చేయును...రూపము సామాన్యముగా నుండినను నెల్లెడలను దొరకు నట్టి యీచిన్నపండు కొన్ని విధములుగా సహాయము చేయఁగలదు...చాలమంది నిమ్మ పండువలననే తమ సౌందర్యమును వృద్ధిఁబొందింపఁగలిగిరనుట నిశ్చయము గాని వారిలోఁ జాలమంది యీవిషయమును వెల్లడింపరు.

...కుంచెబొచ్చును నిమ్మరసములో ముంచి దానితోఁ దలవెండ్రుకలను దువ్వినచో...మంచి మెఱుగువచ్చును.

అందమైన చేతులపైని యెచటనైనఁ జర్మము కొంచెము మోటుగా నున్నచో నాయంద మంతయును జెడిపోవును. చాలమందికిఁ జేతులవద్దఁ జర్మము మోటుగాఁ నుండును ... నిమ్మరసముఁ బన్నీరు...సమభాగముగాఁ జేర్చి బాగుగా రంగరించి రాత్రిపరుండఁబోవునపుడు చేతులకును మెడకును రుద్దినచో నవి పాలవలె మిక్కిలి తెల్లగా నుండును.

...పాలుగలిపి రాత్రి మొగమునకు రాచినచో నాజూకుగా నుండును. మఱు నాఁడు...లేవఁగానే గోరువెచ్చని నీళ్ళతో మొగమును గడుగవలెను. అపుడు సబ్బు రుద్దగూడదు.

పండు గోసినవెంటనే దాని గుజ్జుతోఁ బండ్లను గోళ్ళను దోమినచో...తెల్లగాఁ నగును.

రసము నీళ్ళలోఁ బిండి త్రాగుచున్నచో నారోగ్యమును సౌందర్యమును నధిక మగుచుండును. (ఒకస్త్రీ)

—♦ అరటికాయలు ♦—

అరటికాయలలో గంజిగలపదార్థము హెచ్చుగా నుండును. సీమరేగు దోస... మున్నగుకాయలను బచ్చివానిఁ దినినచో నెటుల నఱుగవో యరటికాయలును నటులనే

యఱుఁగవు. ఎంతబాగుగాఁ బండిన నంత యారోగ్యము గలిగించును. అంతత్వరగా జీర్ణమగును. అరటికాయలు బాగుగాఁ బెరిఁగిన తరువాతనే కోసెదరు. కాని పసరు రంగుండఁగానే కోసెదరు. కాని బాగుగాఁ బండువఱకుఁ జెట్టున నుండనీయరు... చాల దూరమందున్న పట్టణములకుఁ బంపఁగోరునప్పు డవి దారిలోఁ బండిపోకుండుటకు బాగుగాఁ బెరుఁగకుండనే కోసెదరు... కోసినను నవి క్రమముగాఁ బూర్తిగానే పెరుఁగును... పెరిఁగి పండ్లగుటకుఁ జెట్టుననే యుండ నక్కఱలేదు. కాని చెట్టున బాగుగాఁ బెరిఁగినవానివలె లేఁతగానున్నపుడు కోసిన కాయ లంత పెద్దవిగాఁ బెరుఁగవు. చెట్టుననే పండనిచ్చిన పండ్లకుండు రుచి పచ్చివిగాఁ గోసి పండవేసిన వాని కెన్నడును గలుగదు. కావున బాగుగాఁ బండువఱకును జెట్టుననే యుండనీయ వలెను. లేదా కాయలు బాగుగాఁ ముదురువఱకైనఁ గోయఁగూడదు. దూరదేశములకుఁగూడఁ బంపవచ్చును. అవి బాగుగా బండును. గింజలు పప్పులు మున్నగువానిలో నుండు క్రొవ్వుకంటె బాగుగాఁ బండిన యరటిపండ్లలోని క్రొవ్వు కడుశీఘ్రముగా నొంటఁబట్టునని యనుభవమువలనఁ గనుఁగొనఁబడెను... మంచి యారోగ్యము కలవారికిని పెద్దవారికిని ముఖ్యముగా శిశువులకును అరటిపండ్లతో సమానమైన యాహారము... లేదు... అరటిపండ్లు బిడ్డలకుఁ బ్రత్యేకముగాఁ జాల ననుకూలమైనవి. వారెపుడైనను దినవచ్చును. పైని తొక్కలుండును గానఁ బిల్లలు మురికిచేతులతోఁ బట్టుకొనినను లోపల నున్న గుజ్జుకుఁ గ్రిములు పోఁకవు ... (గుడ్ హెల్తు)

ధరలు

ప్రతివస్తువుకు రెట్టింపుధరలు పెరిగినవి. ఎక్కడో యూరపుఖండములో జరుగుచున్న యుద్ధమున కీదేశములో నుత్పత్తియయ్యెడి ప్రతివస్తువుఁ బ్రియమైనదనిన నేమి సబబు? ఈ దేశమునుంచి యితరదేశముల కెగుమతులగుచున్నవా యనుచో నెగుమతులు దిగుమతులు స్తంభించిపోయినవి. ఏ జర్మనీనుండియో యేజపానునుండియో యేయమెరికానుండియో తయారై వచ్చెడి సరకులు యుద్ధమువల్లఁ బ్రియమైనవనుచో నది యొప్పుకోఁదగ్గవిషయము కాని యీదేశములో నుత్పత్తియయ్యెడి సరకులకే ధరలు పెరిఁగినవనుచో నది యొప్పుకోఁదగ్గ విషయము కాదు. ఏలాగింక బీదవారు బ్రదుకుట? ఈమధ్య రకరకాలలో వేలకొలఁది కరపత్రము లచ్చువేయించి గ్రామాదులలో విరఁజిమ్మి మీటింగులమీఁద మీటింగులు పెట్టి ప్రజలకొఱకుఁ గష్టపడి పనిచేయుచున్నా రనుకొనెడియంత నటన చేసినారు. ఈకం తంతయుఁ జూచినఁ గొన్నివ్యక్తు లేవో బురఖాలు వేసికొని శాసనసభలయు ... డిస్ట్రిక్టుబోర్డులయు ... మ్యునిసిపాలిటీలయు నెన్నికలకోసము ప్రజాసేవకులవలె నటించుచున్నట్లు కన్పట్టుచున్నది. కనుక ... గవర్నమెంటువారు దేశములోని పరిస్థితులను విచారించవలె.

రేకపల్లి సుబ్బారావు.

ఆ. ఆశ ధీరునైన నతిభీరు నొనరించు
నక్షయుతునినైత మంధుఁజేయుఁ
దుష్టియుక్తునైన దుఃఖతుఁ గావించు
బహుళపక్ష దుర్విభావరి యటు. 127

క. నానారససంకీర్ణం బైనమహాసంసరణమునందుఁ భువన
శ్రీనాట్యరంగములఁ దృష్ణానర్తకి తాండవంబొనర్చు మునీంద్రా!

తే. విస్తృతం బగు సంసారవిపినమందు
రూఢ మయి వార్ధకసుమాలి రుచిర మగుచు
బహుళపతనోత్పతనము లకాఫలము లొప్పఁ
దృష్ణ పేరిటి విషలత తేజరిల్లు. 129

క. ఒకచెట్టుఁ జెఱిచి మఱి వే
ఱొకచెట్టున కరుగుపక్షి కుపమేయంబై
ఒకపురుషుఁ జెఱిచి మఱి వే
ఱొకపూరుషుఁ జేరుఁ దృష్ణ యుజ్జ్వలతేజా! 130

సీ. జరఠకామినిభంగి జనకర్షణాక్షమ
యయ్యు నందఱివెంట నంటు వితగ
బడుగునర్తకిరీతిఁ బసలేనిదయ్యు వి
రసనృత్యములఁ బ్రదర్శన మొనర్చు
చపలమర్కటిగతి సంతృప్తిపడియు నె
క్కుడు గోరు, నిల్వ దొక్కెడఁ జిరంబు
చెనటిపట్పదియట్లు క్షణములోఁ బాతాళ
మున కేగు, క్షణములోఁ బోవు దివికి

తే. అంతిపురముల వసియించునట్టివారి
నైన నత్యంతసంకటమందు నుంచు
సర్వసంసారదోష ప్రచయమునందు
దీర్ఘదుఃఖప్రదాయిని తృష్ణయె సుమి. 131

వ. మఱియు 132

సీ. గుణసస్యములకుఁ బిడ్గు, సుబోధకమలంబు
లకు హిమాని, తమంబులకును దీర్ఘ
యామిని, సంసార మనునాటకమునకు
నటి, కార్శ్యనీడంబునకు విహంగి,
స్మరగానవిద్యకు మురిపెంపువీణ, మా
నసమహారణ్యంబునకుఁ గురంగి,
వ్యవహారవిస్తారవార్ధికి లహరి, య
జ్ఞానేభమునకు శృంఖలయు, సృష్టి
ఆ. వటనగమున కూడ, వార్ధకమరణర
త్నమ్ములకు బరిణె, మనశ్శరీర
రుగ్విలాసములకు రోఁబోటి యీతృష్ణ
విప్రవర్య! దీని విడువవలదె? 133

క. ఎందనుక విషవిషూచి యనందగునీతృష్ణ తన్ను నవలంబించుఁగా
అందనుక మూఢలోక మ్మందును మోహంబు విలులితాశయమగుచుఁగా

ఆ. అతితమోవినీల మగు రేయి పోవ, ర
క్షఃప్రచార మడఁగుచందమునను
తృష్ణ యడఁగిపోవ దేహాశ్రమము లెల్ల
నడఁగు, దాన సౌఖ్య మందు నరుఁడు. 135

ఆ. విషయచింతనమ్ము విడుచుటయే తృష్ణ
నణఁచుపరమమంత్ర మండ్రు బుధులు
కాన విషయచింతఁ గడముట్ట విడఁజాలు
మేటి దుఃఖమెల్ల దాఁటినట్లె. 136

ఆ. హ్రదమునందు మత్స్య మామిషశంక చేఁ
దృణము రాయి దారు వనక సర్వ
వస్తువులను గఱచువడువున నీతృష్ణ
యెల్లవిషయముల గ్రహింపఁగోరు. 137

క. వెలఁదియు రజయును దృష్ణయు
జలజంబును సూర్యరశ్మి చందంబున ధీ

బలవంతుఁడైనఁ ద్వరలోఁ
వెలికిలఁబడవేయుఁ జిమ్ము విశ్వస్తుత్యా! 138

క. ఎంతవిచిత్రం బవురా! ఇంతటి దుశ్ఛేదమైన యీతృష్ణ మహా
స్వాంతులు సూరులు కొందఱు వింతగ ఖండింతురఁట వివేకమహాసిన్.

మ. హృదయస్థానమునందుఁ బ్రజ్వలితమౌ నేతన్మహాతృష్ణకున్
మది నూహింపఁగ వజ్రకోటి నుపమింపన్ రాదు, తప్తాయసా
గ్ని దృఢజ్వాలలఁ బోల్పరాదు, విలస న్నిస్త్రింశధారన్ సమా
నదశన్ బల్కఁగరా దొకప్పుడును దైక్ష్ణ్యంబందు మౌనీశ్వరా!

ఆ. అనఘ! యుజ్జ్వలయును నసిత తీక్ష్ణాగ్రయు
సురుచిరప్రకాశశోభితయును
స్నేహదీర్ఘదశయు దాహదుస్స్పర్శయై
చెలఁగుఁ దృష్ణ దీపశిఖవిధాన. 141

ఆ. ఇంత నుడువ నేల? యీతృష్ణ నిముసాన
శూరునైన మేరుధీరునైన
ప్రాజ్ఞునైన సుస్థిరప్రజ్ఞునైనను
దృణమురీతి లఘుత నెనయఁజేయు. 142

తే. దేవ! యీదేహమం దుండుతృష్ణ యొకఁడె
యఖిలభువనాంతరంబులయందు లబ్ధ
విషయ యయ్యును దుర్లక్ష్యవిధిఁ దనర్చు
సలిలములయందు మాధుర్యశక్తివోలె. 143

— దేహనింద —

వ. అని వచించి దాశరథి మరల నిట్లనియె. మునీంద్రా! యింక శరీర
విషయ మాలోచింప, 144

మ. మలమూత్రమ్ములు లాలయు న్రుధిరము న్మాంసమ్ము శ్లేష్మమ్ము నె
మ్ములు మేధస్సును మజ్జ ప్రేవులు నరంబుల్ గల్గి నిత్యంబు మా
ర్పుల పాలై పతయాళువయ్యుఁ గడుఁబోల్పుం జూపు దేహంబు కే
వలదుఃఖానుభవార్థమే యగును దేవా! పుట్టువుం గాంచుటల్.

క. జడ మయ్యె నజడ మటు క
న్పడుచున్ భవ్యంబు మఱి యభవ్యము నగుచున్
జడము నజడంబు గాకయె
కడుజడతం గూర్చు నిది జగన్నుతచరితా! 146

ఆ. అలఁతిభోగమునకె యానందమును జెందు
నలఁతికష్టమునకె యార్తి నందుఁ
గాన నిట్టి గుణవిహీన నీబాధ మ
శోచ్యవస్తు వొందు చూడఁబడునె? 147

సీ. దంతకేసరశాలి దరహాసపుష్పంబు
నున్నతస్కంధ సముజ్జ్వలంబు
ద్విజశుభస్థానంబు భుజమహావిటపంబు
గుల్మవంతం బక్షికోటరంబు
కార్యసంఘాతంబు కరపల్లవంబు వి
హంగమయుగ్మ కృతాస్పదంబు
ఛాయాసమేతంబు శ్రవణరంధ్రయుతంబు
జీవాధ్వనీన నిషేవితంబు
తే. కాయవృక్షంబు జీర్ణమై కాలవాయు
నిహతిఁ బడిపోవు నెప్పుడో నిశ్చయముగఁ
గాన నియ్యది మన కుపేక్ష్యంబుగాని
యాదరంబు వహింప యోగ్యంబు గాదు. 148

తే. జననమరణరూప సంసారవాహిని
దాఁటుకొఱకు మనము మాటిమాటి
కెక్కుచుండునావ యీమేను దీనిపై
నాత్మబుద్ధి యేరికైనఁ దగునె? 149

క. బహుళగర్తాకులము తనూ
రుహనామక బహుళభూమిరుహము నగు తనూ
గహనంబును సౌఖ్యద మని
మహి నమ్మక మూనునట్టి మనుజుఁడు గలఁడే? 150

ఆ. చర్మసంవృతంబు స్నాయుబద్ధంబు స
రంధ్ర మగు కళేబరంబు పేరి
మోంటిఢక్కలోన నోతువుగతి నేను
తూఱి బయలువెడల నేర నకట! 151

వ. మునీంద్రా! సంసారారణ్యసంరూఢంబును బహువాసనాజటాజాలపరిరక్షిత దృఢమూలంబును, పూర్వకాయస్కంధంబును, బహువ్యాయామవిరసంబును, బాహువిటపంబును, సరసచ్ఛాయాయుతంబును, గ్రామపాంథనిషేవితంబును, ప్రాణపవనస్పందితావయవపల్లవంబును, నుదరరంధ్రంబును, దృష్ణాభుజంగమీగేహంబును, హస్తస్తబకసుందరంబును, స్మితపుష్పోద్గమంబును, శుభాశుభఫలంబును, మూర్ధసంజనితాఽఽదీర్ఘశిరోరుహశోభితంబును, నహంకారగృధ్రకృతకులాయంబును, నింద్రియఖగాధారంబును, గోపకాకకృతావాసంబును, దీర్ఘదుఃఖఘుణక్షతంబును, చిత్తమర్కటాధిష్ఠితంబును నగుకాయప్లక్షంబు నాకు భీకరంబగుఁ గాని సౌఖ్యాకరంబుగాదు. 152

తే. దేహమన్న నహంకారగేహి కాఁపు
రమ్ము సేయుచునుండు గృహమ్ము సుమ్ము
ఇద్ది పడిపోయినను స్థైర్య మెనసియున్న
నేను వగనైన ముదమైన నేల కాంచ! 153

సీ. అవయవమ్ములు గోడ లనృతమోహము ఉరు
స్తంభముల్, కాళ్లు గుంజలును, బాహు
వులు వాసములు, వెంద్రుకలు కప్పు, చెవులు గూ
డులు, నాడులు జలదారులు, ముఖంబు
ద్వారంబు, పెదవులు తలుపులు, నాలుక
గడియ, కన్నులు గవాక్షము లుదరము
వంటిల్లు, చర్మంబు మంటిపూఁత, నర సు
న్నము, రాగ మెఱమన్ను, నల్ల బురద,

గీ. నఖరములు సాలెపట్లు, ప్రాణంబు గాలి,
మఱపు చొదును, బాయువు మఱుగుదొడ్డి,

రోమములు కుడ్యములపైఁ బ్రరోహమగు తృ
ణాంకురములుగఁ గలుగు దేహంపుఁగొంప. 154

సీ. పంక్తిబద్ధంబు లౌబాహ్యేంద్రియము లను
పసులత్రొక్కిడిచేతఁ బస యడంగి
ప్రేవు లన్ త్రాళ్లచే బిగియింపఁబడు నెమ్ము
లనుకట్టెమోపుల నంద ముడిగి,
బహుదుర్విషయభాండగహనమై యల్పసౌ
ఖ్యము లనుమంచాలఁ గడు నిఱుకయి
అజ్ఞానతమమునం దనవరతంబును
మానసాఖువు త్రవ్వ మాను దక్కి

గీ. దీప్తిచాలని చిఱునవ్వ దివ్వెతోడ
బుద్ధియిల్లాలు కాఁపురంబును సలుపఁగఁ
గడు నసహ్యంపురీతిగాఁ గానుపింప
నిష్టమగు టెట్టు లిద్ది నా కిద్ధచరిత! 155

కం. భీకరకార్యేంద్రియభల్లూకక్షుబ్ధంబు ప్రబలలుబ్ధంబు సదా
లోకరహితంబు దేహమహాకానన మేరి కిష్టమగును మునీంద్రా! 156

తే. పైఁబడిన దేహగేహంబు భార మేను
మోయఁగా శక్తుఁడను గాను మునివరేణ్య!
పంకమగ్నం బయినమహావారణంబు
నుద్ధరింపంగ బలహీనుఁ డోపనట్లు. 157

కం. ధన మేల? రాజ్య మేలా?
తను వేలా? కోర్కు లేల? తాపసవర! కా
లనియతి నిన్నియుఁ గతిపయ
దినముల నాశంబు గనుట తెలిసిన నాకున్. 158

కం. వెలి, లోన, రక్తమాంసమ్ముల నిండి వినాశధర్మమున నేవేళన్
బొలిచెడి యీ దేహంబునఁ గల రమ్యత యెద్ది చెప్పుమ గాధితనూజా!

శా. జీవం బుండినయంతకాలమును, సుశ్రీ మించుచున్ దాని మే
ల్సన్వాసంబున భోగముల్ గుడిచి, విశ్వాసంబుఁ బోనాడి యా

జీవం బేగెడువేళ వెంటఁజనఁగాఁ జింతింప నీకాయముల్
దేవా! యిట్టి కృతఘ్నవృత్తులను బ్రీతిం జూతురే ధీయుతుల్? 160

తే. సమదగజకర్ణమువిధానఁ జంచలంబు
పవనచలితాంబుకణమట్లు భంగురంబు
నయిన యీనీచతుచ్ఛదేహంబు నన్ను
విడువకయొమున్న దీని నే విడుచువాఁడ. 161

కం. పవనస్పందచలము, పే
లవముఁ, జర్జరము, దుర్బలము నగు తనుప
ల్లవముపయిఁ మమకారము
లవలేశము లేదు నాకు, లలితవిచారా! 162

కం. తినుచుఁ ద్రావుచు నిత్యము
ఘనసుఖములఁ గుడుచుచుం బ్రకాశించుచు నీ
తనువు కృశియించి చివరకు
వినాశమునె పొందుఁగాదె విశ్వస్తుత్యా! 163

కం. తా మును సుఖదుఃఖంబుల
వేమాఱుం గుడిచికుడిచి విసివియు మరలఁ
గామించుచుండు వానినె
పామరదేహంబు, సిగ్గుపడ దించుకయుఁ. 164

కం. దొరతన మొనరించియు, సురు
చిరసంపద్వైభవములఁ జిరకాలంబుం
బొరలియుఁ దిరముగ నిలువదు
శరీరమిది, దీనిమనము సాఁకఁగ నేలా! 165

కం. ధనవంతు దేహమైనను
ధనహీనుని దేహమైన ధరణి సమముగాఁ
గనుచుండు జరామరణము
లనఘా! యొక్కింతభేద మగుపడ దెందుఁ. 166

తే. కాఁపురంబను వారాశిగర్భమందు
నాశపేరిటి క్షుద్రబిలాంతరమున

మోహనిద్రావశంబయి దేహకచ్ఛ
పంబు పడియున్నయది యెట్టిపలుకు లేక. 167

తే. ప్రబలసంసారభీకరార్ణవమునందుఁ
గొట్టుకొనిపోవు నీమేనుకట్టె లెల్ల
దహనకార్యైకయోగ్యతం దనరుచుండ
వీనిచే నెట్టిలగ్గు వివేకి కున్నె? 168

తే. విషయకర్దమకోశప్రవిష్ట మగుచు
నుఱక యఱచెడి దేహదర్దుర మచిరమె
ముదిసి యేమౌనొ? యెచటికిఁ బోవునొక్కొ?
యెఱుఁగరా దొక్కరికిని సమిద్ధతేజ! 169

కం. కాయములనిరొండి చంచల
వాయువులు రజఃప్రపూర్ణపథమునఁ జనుచున్
మాయురె! యేరెుడ కేగునొ
ధీయుతులకునైన దేవ! తెలియఁగవశమే? 170

కం. మారుతదీపమనంబుల కారయఁగా రాకపోక లరయఁగవచ్చున్
ధీరాత్మ! దేహమున కని నేరరు తెలియంగ నెంతనేర్పరులైనన్ 171

కం. దేహము జగముం దిరముగ
నూహించుచు నాస్థ గలిగియుండెడిజనలన్
మోహమదిరాప్రమత్తుల
నాహా! యేమనుచుఁ దిట్టనగునో యెఱుఁగన్. 172

ఉ. దేహము నాదిగాదు, మఱి దేహమువాఁడను గాను నేను, నీ
దేహము నేను గానని మదిన్ గృతనిశ్చయులై సతంబు ము
క్తీహను బ్రహ్మమందు రమియించెడివారలె పూరుషోత్తముల్
దేహమె తానుగాఁదలఁచు దీను లధీను లనంతమాయకున్. 173

తే. దేహమాత్రప్రబద్ధాస్థఁ దిరుగునరుని
బహుళమానావమానముల్ బహుళలాభ
నష్టములు నను వైషమ్యదృష్టు లెపుడు
హింసపెట్టుచునుండు నహీనతేజ! 174

మేనత్త బిడ్డలు

చినమేనత్త గారిపెద్ద జానకమ్మ బిడ్డలగు సాధు పార్వతమ్మ మగనియూరగు రెంటపాళెలో నుంట నే నెఱుఁగనే యెఱుఁగను పిచ్చిమగఁ డిచ్చటనే మరణించుటయుఁ దదాది తల్లియు నన్న కోటయ్యయు నున్నప్పుడే పుట్టింటి పెత్తనము వహించినది. అన్న యనంతర మంతయు నామెమీఁదనే పడినది. స్వదత్తస్వీకారాదికము స్వల్పకాలముననే ముగియుటయుఁ గోటయ్య కుటుంబము పాటునఁ బడునంతవఱకుఁ బార్వతమ్మయే భారవాహకురాలు. పాటునఁ బడినది. అన్న దత్తపుత్రుఁడైన యప్పయ్య కప్పుఁ జెప్పినది. పరమార్థమునఁ బ్రవేశించినది. పరులకు బోధ చేయుటకూడఁ గొంచెము నేర్చినది. అతిథ్యభ్యాగతుల నాదరించినది. బంధువుల బహుప్రేమతోఁ జూచినది. పుష్పగిరిపీఠమునకు భూదానము పొనరించినది. చివరకు జరాభారము మోసినది. మోయలేని దినములు వచ్చుటయు నప్పయ్యవద్ద నాత్మోపచార మనుకూలముగా జరుగక కోడలు లక్ష్మమ్మవద్దఁ జేరినది. అద్దానిచేతనే చేయించుకొని యనువులు వానినది. ఆమెతో మా మేనత్త మేనమామబిడ్డల ప్రేమబంధము ప్రిదిలినది. ఆ మేనత్త మేనమామబిడ్డలలో నిపు డున్నవాఁడను నే నొక్కఁడనే. అందువలననే క్రిందితరగతి యందరానిదైనది. ఎక్కడనో యంటుకొనియున్న యినుమంత ప్రేమలతికను మేనత్తమేనమామలబిడ్డఁడైన నారాయణ నాతి సరసమ్మ నఱికివేసినది. తత్కుటుంబము పరమయోగులైన నిరిసెనగండ్ల సీతారామయ్యగారికి శిష్యులై శుశ్రూష చేయుచుండునని చరిత్రలో వ్రాసి చివర కీస్థితి దెచ్చికొంటిని. జాతకచర్య పేర స్వచరిత్ర వ్రాయఁబోవు నాకుఁ బుట్టిన స్వకీయులచరిత్ర మొదట వ్రాసి పిదప వదలుము వ్రాసికొందమని మనసు మరలుటయు 'ఆదౌ పితా తథా మాతా' యను నరుస ననుసరించి వ్రాసికొని వచ్చుచుంటిని. ఈవరుస పరంపరలో సిద్ధిబుద్ధిమంతులు బయలువెడలిరి వెడలుదురుగాక. తత్ప్రీతికయయే యిది తలపెట్టితిని. అర్థమాత్రము వ్రాయుచుంటిని. ఇంతకు వేరన శక్తి లేక యేమేమో మామకీనులు మాటలాడఁగడంగిరి. ఆనుకూలురు గాక. అయ్యోడి దేమి? అన్నింట నా పరమేశ్వరుఁడే చూపపెట్టుఁగలఁడు. పార్వతమ్మ భగిని రంగమ్మ. ఆమె మా యన్న యాంజనేయుల యర్ధాంగియే. తచ్చరిత్రము వచ్చియె పోయినది. ఆమె తరువాత సుందరమ్మ ఆకెయత్తవారియూరు హైదరాబాదో యుపాంతమో యట. చిన్నతనముననే పెండ్లియైనది. పెండ్లినాఁడే పెనిమిటియు ఖాంచలోకనము పొంద మా సుందరమ్మకు. అక్లే యమ్మచేతను నన్నలచేతను నక్కలచేతను నధికప్రేమఁ జూడఁబడి పంచవింశతివత్సరప్రాయమునఁ బరలోకమున కరిగెను.

జానకాంత (అల్లుఁడు)

చినయగ్రహారవాస్తవ్యులు లంకా సాంబశాస్త్రిగారి ప్రథమకుమారుఁడైన యనమాకాంతము మా యల్లుఁడు అస్మదాత్మజ యన్నపూర్ణ యాపిల్లవానిచేతనే పరిణీత. అతఁడు రౌద్రి సం॥ భాద్రపదమున శాస్త్రిగారికి సంజాతుఁడు. ఈవిక్రమ సం॥ మునకు 20 ఏండ్ల యీడు. పరాయతము 28 పన్నములు పఠించెను. బాపట్ల వేదపాఠశాలలో స్మార్తము చదివెను. కన్నతండ్రిదగ్గఱనే కావ్యములు చదువుచున్నాఁడు. ఈలంకావారు నేమాత్రమో యగ్రహారికులు. విద్వద్వంశము. సాంబశాస్త్రిగారు శివశాస్త్రిగారు

నరసింహశాస్త్రిగారు నన్నదమ్ములు. అందఱును నధీతశాస్త్రులు. సాంబశాస్త్రిగారి రెండవకొడుకు చంద్రశేఖరము చేతను సప్తదశసంవత్సరప్రాయముననే స్వాధ్యాయాధ్యయనము సాంతము సల్పఁబడుచున్నది. అతనితరువాతి యాఱేండ్లపిల్లవానిచేతను నమరభాషాపఠన మారబ్ధము. శివయ్యశాస్త్రుల నరసింహశాస్త్రుల కొమరు లిరువురును నష్టవర్షోపనీతులై పల్నాడుసత్తెనపల్లితాలూకాల గురుకులాశ్రమమునఁ బ్రవేశించిరి. ఆశ్రమనియమానుసార మనుష్ఠీయమానాత్మవర్ణాశ్రమధర్మపురస్సర మధ్యయనము చేయుచుండిరి. వీరిది కౌండిన్యసగోత్రము.

—♦ భావుకులు (బావలు) ♦—

కంభంపాటి రామకృష్ణయ్య నా పెద్దబావ. అక్క విశాలక్షమ్మ పాణిగ్రహణ మాయనచేతనే చేయఁబడినది. కాలధర్మమునొందిన కాలభైరవుఁడు దత్తపుత్రుఁడై తద్భావుకునకే తద్దినములు పెట్టినది. ఆభావుకసూర్యుఁ డస్తంగతుఁ డగునాఁటి కస్మత్ప్రాయ మష్ట సం॥ లే యగుట నంతకన్నను నవిదితము. వీరిది కౌండిల్యసగోత్రము.

రెండవబావ గౌరిపెద్ది కోటయ్య. ఆయనకే యక్క జోగమ్మ నర్పించినది. ఆయన తలిదండ్రులే యస్మన్మాతుల మాతులానులైన యప్పయ్య జానకమ్మలు. ఆయన 80 సం॥ లకుఁ బైననే బ్రదికెను. పంచపుత్రికలం బడసెను. ప్రథమభార్య జోగమ్మతో బహుకాలము కాఁపురము చేసెను. ప్రజోత్పత్తికిని బరిచర్యకు నే పత్ని నుపయోగించెను గాని యాయన దైక్యభావముతో నలరినవాఁడు కాఁడు. అమాయికురాలగు నామెయు నంతతోనే తృప్తిపడినది కాని యన్యకాంక్ష పెట్టుకొనదు. పెండ్లముపైఁ బ్రేమ లేనివాఁడును గాక యున్నవాఁడును గాక తల్లియుఁ జెల్లెండ్రును జెప్పినట్లెల్లఁ దా వర్తించెను. కొట్టెను. తిట్టెను. కూడెను. అసమర్థుఁడు నంగనావశుఁడా ? కాఁడు. ఆకాలపు వ్యవహర్తలలో నగ్రగణ్యుఁడు. ధైర్యశాలి. నాఁడు నకరకల్లు ప్రకటితబహుగుణమై పెరఁగినయది. వెనుక విశ్వావసు సం॥ ఆయూర నాచేసిన యష్టావధానమునఁ జెప్పఁబడిన సీసమొకటి ప్రస్తావోచితమగుటఁ బ్రకటీక్రియమాణము.

సీ. నర్సరాట్పురి కెప్డు నడచు భూప్రజలకు
సుక మొసంగెడి యిల్లు నకరకల్లు.
గుంటూరుడిస్ట్రిక్టు కొంచెపుబస్తీల
నడినెత్తినిడుపాల్లు నకరకల్లు.
వ్యాపారకారుల కాపై డిపార్ట్మెంట్ల
నాధులిచ్చెడిబిల్లు నకరకల్లు
బహువిధముష్కరపత్రితతిమానసముల
నాటిన బలుముల్లు నకరకల్లు.
దేవదేవుఁడైన త్రిపురాంతకునిచేతి
ప్రకటమైనవిల్లు నకరకల్లు.

భూయశఃకుమారు పుట్టుక కేర్పడ్డ నవ్యమైన తెల్గు నకరకల్లు.

అట్టినకరకంటి కరణము కొండయ్యతోఁ గోటయ్య పోటిపెట్టుకొని పోరాడుచుండెడివాఁడు. అధికప్రసంగముచేసిన నధికారినైనను నధఃకరించెడివాఁడు. అప్పటి డిప్యూటీకలెక్టరు రెడ్డాం సూర్యారావుగారు న్యాయసభలో న్యాయముదప్పి యీకోటయ్య నేమో యనెనఁట. బదులిడుటయేఁ బ్రహరించెనఁట. ప్రతిప్రహార మీయనయేఁ బ్రసాదించెనఁట. అందులకుఁ బ్రతిక్రియ యాయన యేమియుఁ జేయలేకపోయెనఁట. ఇట్లని యెవరెవ్వరో చెప్పఁగా నేను బాల్యమున బహ్వాశ్చర్యపడెడివాఁడను. పల్నాడు తాలూకా తహశ్శీలుదారు కుప్పుస్వామిసెట్టియనువారియన యొక మేజస్ట్రేటుకేసులో సాక్షిగా వచ్చి పిలుచుటతోడనే తల చూపక క్షణమాలసించినందులకు గాడిదయని గాండ్రించుటయుఁ దీండ్రించి కోటయ్య నోటీసిచ్చుటయు బ్రతిమాలి యాయన పరిహరించుకొనుటయుఁ బలువురెఱుఁగుదురు. కోటయ్య యాకారమే భీకరము. అంకెలు జంకుగలిగించెడివి. అట్లు కోటయ్య యరిహృదయభేదియై యశస్సు నార్జించెను. అతిథ్యభ్యాగతుల నాదరించెను. చత్వారింశత్సంవత్సరప్రాయమునఁ గాఁబోలుఁ జతుఃపుత్రికల తన్మాతృస్థలి నిలిపి జాయ స్వర్గతయగుటయు రెండవబిడ్డ పర్వతవర్ధనిని బదులిచ్చి వెండియుఁ గోటయ్య వివాహముచేసికొనెను. వివాహిత వెంకమ్మ పర్వతవర్ధని పతియైన పాతూరు కుమారస్వామి పట్టి. క్రమముగా నది కాఁపురమునకు వచ్చుటయు దానితోడను దశవర్షములు సుమారు కూడియుండెను. పుత్రుఁ డద్దానికిని బుట్టఁడు తమ్మునికొడుకు దత్తుఁడు- వాఁడే, అప్పయ్య. బావ వాని బాల్యముననే పరమపదించెను. పైవిషయమంతయుఁ బార్వతమ్మచరిత్రయందే ప్రకటితము. పునర్వివాహిత వెంకమ్మ పార్వతమ్మ బ్రదికియుండఁగాఁ గొంతకాలము నకరకంటి నధివసించెఁగాని తరువాతఁ దండ్రి యింటనే పోయి యుండుచున్నది.

మీఁదటిబావ మేళ్ళచెఱువు శేషాచలము. నరసరావుపేట యిర వాయనది. మా అక్క రామలక్ష్మమ్మ యాయన యర్ధాంగియే. వీరిసంతానమే శ్యామలయుఁ గామయ్యయు. ఈయనను బినతండ్రియైన కామయ్య పెంచుకొనియెను. అయినను నాయన యనంతర మన్నలైన యజ్ఞయ్య చెన్నకృష్ణయ్యలతో నైక్యమై యవిభక్తుఁడుగనే యుండెడివాఁడఁట అందువలననే యాయజ్ఞయ్య యర్ధదేహి వెంకమ్మ యమ్మచచ్చిన కామయ్యను నర్భకదశలో స్తన్యమిచ్చి తాఁ బెంచినది. ఆవెంకమ్మయు శిష్ట్లా హనుమచ్ఛాస్త్రి జననియుఁ దోఁబుట్టువులు. హనుమచ్ఛాస్త్రులకును నాకును నదియే బంధుత్వము. బంధుత్వమునకుఁ బాండిత్యమును జోడించి హనుమచ్ఛాస్త్రి యస్మద్విషయమై యధికానురాగ మగపఱచెడిని. యజ్ఞయ్య చెన్నకృష్ణయ్యలే యనుజుఁడు శేషాచలముకంటె నాదినంతరించుటయు యావత్సంసారభారమును నాయనయే వహించెనఁట. ఆయన్నదమ్ములు ముగ్గురును నాకాలపు బస్తీపౌరోహిత్యము బాగుగా నొనరించి ప్రతిష్ఠవడసినవారిలోఁ బ్రథమగణనీయులు. వీరిది భారద్వాజసగోత్రము.

—♦ స్నుష (కోడలు) ♦—

చినయగ్రహారవాస్తవ్యులేయగు పొనుగుపాటి యనంతరామయ్యగారి నాల్గవబిడ్డ లలితాంబ నాకోడలు. పెద్దకొడుకు సుబ్రహ్మణ్యము దీనిఁ బెండ్లాడియున్నవాఁడు. అంగిరస్సంవత్సరాశ్వయుజశుద్ధ మద్దాని జననసమయము. ఇప్పటి (విక్రమ సం॥) ఈడు, ఎనిమిదియేండ్లు. ఈసం॥ వైశాఖబహుళదశమినాఁడే యీవధూవరుల పరిణయము జరిగియున్నది. అనంతరామయ్య వెంకటశివయ్య మృత్యుంజయశాస్త్రి ముగ్గురు నన్నదమ్ములు. అవిభక్తులు ఆచారవ్యవహారములుగలవారు జానపాటికి సార్ధక్రోశదూరమున నుండుచుఁ జాలకాలము నుండి సఖులైయున్న యనంతరామయ్యగారు స్వకుమారీప్రదానపురస్సరముగా సంబంధమును హెచ్చించి సఖ్యమును సార్థకము చేయుట శంసాపాత్రము.

—♦ శ్వశురుఁడు (మామ) ♦—

పల్నాడుతాలూకా వేమవరగ్రామనివాసి సోమయాజుల, అప్పయ్య నా మొదటి మామ. తంగెడ చేతవోలు జగ్గయ్యపేటలలో నుండు సోమయాజులవారును వీరును జ్ఞాతులే. ఈసోమయాజులవారికిఁ బూర్వము తంగెడసమీపమున నొక యగ్రహార ముండెనఁట. అంతయు నరణ్యము. అది కేవలము మామామగారి పూర్వులకే యనుభవమందుండినట్లును మా మామ తండ్రి యంత తెలివికలవాఁడును సంపన్నుఁడును గాక 80 రూపాయల పన్నే యేఁటేటఁ గట్టలేక పోఁగా గవర్నమెంటువారు కైవసము చేసికొన్నట్లును జెప్పెదరు. ఈసంగతి విని సోమయాజుల వెంకటనారాయణశాస్త్రిగారు మరల రాఁబట్టవలెనని మహాప్రయత్నము చేసిరి; కాని తక్కుంగల దాయాదులు దానికిఁ బూనకుండుట నొక్కరుఁడు నిర్వహింపలేక యుపరమించెను. పన్నుగట్టలేక పంటవలఁతిని బరిత్యజించిన మామామ తండ్రి వెంకయ్య యంతగాఁ జదువుసంధ్యలును పేరుప్రతిష్ఠలును గలవాఁడు కాఁడు. తనయుఁడుగూడఁ దాదృశుఁడే కాని ప్రతిష్ఠకుమాత్రము పాటుపడెడివాఁడు. విద్వద్విధేయుఁడు. అతిథ్యభ్యాగతుల నాదరించువాఁడు. పలుమాఱులు పల్నాటిభక్తసమాజము నాహ్వానించి సమావేశము జరిపించెను మట్టపల్లి క్షేత్రమున సహస్రబ్రాహ్మణభోజనము సల్పించెను. స్వగ్రామమగు వేమవరమున సప్తాహము సాఁగించెను తద్గ్రామదేవాలయములోనే ధ్వజప్రతిష్ఠఁ జేసెను. పండితుఁడు గాకున్నను బ్రజ నభిముఖము చేసికొని యర్థమార్జించు శక్తి యాయన కలవడియున్నది. ఆచరితపూర్వోక్త కార్యముల కట్లార్జించిన యర్థము చాలక యప్పుతెచ్చి యద్దానికిఁగా నాస్తి చాలవఱకు నమ్మివేసెను. 10, 15 ఎకరముల పంటపలఁతిని బట్టికి మిగిలిచెను. ప్రతిష్ఠకుఁ బాటుపడువాఁడగుటనే పండితుఁ డల్లుఁడైన బాగుగానుండునని భావించెను. ఈయన కిందటో పిల్లలుపుట్టి పోఁగాఁ బోఁగాఁ బిదప నొకయాడపిల్ల పెద్దపెరుఁగుటయుఁ బిచ్చమ్మయని పిలువఁగడఁగిరి. అదియే క్రమముగా నద్దాని కాఖ్యయైనది. ఏడెనిమిదియేండ్ల యీడేర్పడుటయుఁ దనయ పెండ్లిచేయుటకు జనకుఁడు సంకల్పించెను. అర్హమైన మనువు నన్వేషించెను. అప్పట్లనే నవధానము లాచరించుచు నప్పయ్యకు శ్రుతిగోచరుఁడ నగుటయుఁ జక్షుర్గోచరుఁగూడఁ జేసికొనుటకుఁ జిత్తము వెట్టెను. పిమ్మటఁ బిడుగురాళ్ళలోఁ బెండ్లియొకటి ప్రసిద్ధముగాఁ గానవయ్యెను. అది యప్పటికే యశశ్శేషుఁడగు జానపాటి సీతారామయ్య సూనునిది. దాని నొకప్రసక్తితోఁ దత్కాలమున వర్ణించితిని. ఆవర్ణన మింతవఱకు నప్రకటితము. ఆపెండ్లియే నాపెండ్లి కాదికారణమగుట నధఃపత్రికటీక్రియమాణము—

తే. గీ. పదియుఁదొమ్మిదినూఱులపైని రెండ
వాంగిలేయులవత్సరం బరుగుచుండ
శుభకృదభిధానవత్సర శుక్రమాస
శుక్లభిన్నచతుర్థిని సుసమయమున.

క. సూరిజనాన్వితమగు మా
యూరిను జేదారు కొమరు నుద్వాహవిధిన్
కూరిమిఁ దన్మాతులుఁడౌ
సూరయ తాఁ జేయఁదలఁచె సుజనులు మెచ్చన్.

సీ. తలఁచి తా మల్లవోల్ బలువిలేజికి మున్న
బఁగుచు సంపన్నుఁడై యలరియుంట
సన్నాయిమున్నగా సన్నుతింపఁగఁదగ్గ
కమనీయ మృదంగవాద్యములతోడ
వేదశాస్త్రశ్రౌత విద్వత్కవిత్వాది
ఘనకలావిత్సుధీగణముతోడ
ద్విజపురోహిత సుహృత్స్వజన సువాసినీ
వారయోషిన్ముఖవ్రజముతోడ

కుంకుమాగరుకర్పూర కుసుమగుచ్ఛ
చందనాది శుభద్రవ్యచయముతోడ
వెడలి శకటశతంబుతో వేడ్కతోడ
తదహమునఁ బిడ్డరాళ్లకుఁ దఱలివచ్చె.

సీ. వచ్చి దండెమురాజువంశాబ్జతరణియా
రసికు నారాయణరాయు తనయ
పాణిపీడనవిధి భాగినేయునిచేత
జరిపించి దివసపంచకము నచట
అనవరతానేక ఘనతరవాద్యముల్
బ్రాహ్మణాశీర్వాద భాషితములు
స్మితముఖులౌ సువాసినుల పాటలు వార
నారీజనంబుల నర్తనములు

అనఘవిద్వత్కృతోరు శాస్త్రార్థములును
కర్ణసుఖదంబులైనట్టి గానములును
బంధులొనరించు సల్లాపభాషణములు
కనుచు నానందమునఁ బెండ్లి గడపె నతఁడు.

సీ. ఏపూట గనుగొన్న నెలమి వధూవరుల్
చెండ్లాటలాడుచుఁ జెలఁగుచుండె.
ఏవేళఁ గనుగొన్న భావగర్భితముగ
అభినయించుచు వేశ్య లాడుచుండె.
ఏవీథిఁ గనుగొన్న నీపెండ్లి కరుదెంచు
ద్విజబంధుభృత్యుల వ్రజము లుండె.
ఏరోజు గనుగొన్న నెల్లరు నౌనన
అలరి యూరేగింపు లగుచునుండె.

ఏస్థలంబునఁ గనుగొన్న నిట్టి వేడు
కలను జూచుటకై ప్రజల్ బలసియుండె.
పెండ్లియన నిట్టులైనది పెండ్లిగాని
తిండ్లు తిని పండుకొనునది పెండ్లి యగునె?

సీ. ఏమాడంటది రాధ? ఏడఁ జూడకపోతి
మిట్టిబోగందాన్ని, గట్టిదమ్మ
బరబర యనుకుంట బారెఁడేసిపోడావు
సువ్వాలు సూడవే సుక్కలంటె
పగలొత్తు లెలిగించఁ బగటికన్న మొగాలు
బాగ్గండ్లఁబడెఁగదే బాగ్గశాలి!
అత్తరుపన్నీరులంట యేంవాసనో
సెప్ప శక్యంబంటె సిన్నవదినె!

పెంచి నారాయణయ్యన బిడ్డ కిపుడు
మంచిపిల్లోన్నె తెచ్చిండు మాయకాఁదె
అనుచు నూరేగుచోఁ గాఁపుటమ్మలక్క
లాకరిఁగూరిచి యొక రనుచుండువారు.

చ. ఒక వెయిసంచి తెచ్చెనఁట, ఊఁ, అన కాఁ, అన కెల్లవారికిన్
చెకచెక జుట్టుకొక్కటిగఁ జేతులఁ బెట్టెడినంట, పోదమం
చొకనెలనుండి చెప్పుకొనుచుండిరి కావున వచ్చి రెందటో
పెకపెకలాడుచున్ ద్విజులు పెండ్లిసదస్యము కొక్కపెట్టునన్.

ఉ. వచ్చినవారి కెందఱకొ వల్వలు శాల్వలు దొట్టి విచ్చుదున్
'సచ్చరితోఽయ, మార్యజనసమ్మదదక్షు, త దస్య కీర్తి రే
త చ్చతురబ్ధిమధ్యగతధాత్రితలే స్థిరతా ముపై' తటం
చెచ్చుగ ముచ్చటాడుకొని రెల్లరు గుంపులుగూడి పండితుల్.

మ. కలవా రెందఱొ యున్న వార లిలలో. కల్యాణకార్యాలలో
పల నిబ్బంగి నొసంగువార లెచటన్ భావింపఁగం గానరార్.
పులిపాటన్ మును పిచ్చె వేయివలువల్ పూజించి యా కాశిరాట్
కులసంజాతుఁడు భూమిదేవతలకున్ గోపాలకృష్ణయ్యయున్.

సీ. ఇట్టిపెండిలికి నాదిట్ట తుమ్మలచెర్వు
సూర్యనారాయణ సుమతి యగుచు
ఎందఱొ మొగముల నెఱుఁగనో దేశమం
దందఱ శుభలేఖ లంపి యటకు
రప్పించియుండుట రమణమై నేఁటొతి
కనుగొన నిచ్చ నకార్యమునకు
కరము నిచ్చెలిగాన గడియయుఁ జైపీడ
కైదుదినంబులు నచట నిలుప

అలఘువిద్వత్కవీంద్రులఁ గలసి మెలసి
ఉండి నే నమ్మహోత్సవ ముత్సుకతను
సరిగఁ గనుగొంటిఁ గన్నులకఱవుదీఱ.
అట్టియెడ నన్నుఁగని యాతఁ డిట్టు లనియె.

చ. ఎనిమిదియేండ్లనుండి విషయేచ్ఛఁదొలంగియుఁ బెక్కుదేశముల్
చని కని సద్బుధాళికృప సత్కలలార్జనచేసి తంచు బల్
వినికిడి యుండెకాని యిటువెన్క నినుం గనుచుంట లేదు. నా
కనుజునిసాటియైన నిను నక్కట కాంచితి నెన్నినాళ్లకున్ ?

తే. గీ. అనుజ! పరదేశముల నీవు ఘనతరముగ
సలిపి తష్టావధానంబు సఫలయందు
అనుచు వినుచుంటి. అది గనుగొనఁగ మదిని
దినదినంబును దలఁచుచుంటిని గదయ్య !

క. అన విని యష్టవధానము
ఒనరించితి బళియనంగ నురువిద్వాంసుల్
కని యచ్చెరుపడ మనుజుల్
మనముల నున్నట్టి వైరమతి వీడఁ బెరల్.

క. కని యాయష్టవధానము
ననుఁ దని మంజేసె సూర్యనారాయణ తా
నును మల్లెపూలదండల
ధనశాఠ్యము లేని ప్రీతిఁ దగు వసనముల౯.

ఉ. ఆఱవనాఁడు బంధు సుహృ దార్య భటవ్రజ వాద్య గీతికా
వారవధూసమేతముగ వర్ణ్యపరిస్థితి లేచి మల్లవోల్
చేరి యటం బొనర్చు నవశిష్టవివాహాకృతుల్ పొనర్చుచు౯
సూరయ మీఁతె స్వస్థలిని సూరిజనవ్రజమధ్యభాగియై.

ఆ. వె. గడచినట్టి యేఁటఁ గాశి విశ్వేశ్వరు
కాంచి గంగఁ దెచ్చెఁగాన నపుడు
తనియ నవనిసురులు తత్సమారాధన
సలిపె భక్ష్యభోజ్యసంయుతముగ.

చ. విఱిగినవ్రేలు కట్టువడ విప్రుల కన్నముఁ బెట్టినాఁ డన౯
సరె యనవచ్చు. ఊరఁగల సర్వజనంబుల కంత్యజాంత మొ
క్కరికిని బీఱువోనియటు కమ్మని గేదెల నేయివర్షము౯
కురియుచు భోజనంబిడుట కొంచెమె ? దాన ఘనుం డితండుపో.

తే. గీ. ఎల్లరకు నీతఁ డొగిరం బిడుటఁ జేసి
ఆదినంబున నాయూర నన్ని యిండ్ల
రాజవేసిన పొయి లేదు. రాజు తలఁప
దెబ్బలకుఁ గొదవా యను తీరు వినమె ?